# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 219, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 22 - అక్టోబర్ - 2024


## విమానాలకు బాంబు బెదిరింపు.. ఒక్క ఫోన్ కాల్ వల్ల ఎంత నష్టమంటే..?




2

- తనిఖీ చేసి తిరిగి పంపించే సరికి రూ.3 కోట్ల ఖర్చు
- ప్రయాణికులు వేసే కోర్టు కేసుల తలనొప్పి అదనం
- తీవ్రంగా నష్టపోతున్న విమానయాన సంస్థలు

## ఈవీఎంలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన ఎలాన్ మస్క్



2

- ఏఐతో వాటిని హ్యాక్ చేయొచ్చని ఆరోపణ
- అమెరికా ఎన్నికల్లో ఈవీఎంలు వాడొద్దని డిమాండ్
- బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహించాలన్న స్పేస్ఎక్స్ బాస్

## ఏపీకి మరో ముప్పు - ముంచుకొస్తున్న అల్పపీడనం



2

ఉత్తర అండమాన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది

ఎటు వెళ్తుంది అనే దానిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడ్డాక స్పష్టత వస్తుందని తెలిపారు

అమరావతి : ప్రస్తుత ఐఎండి సమాచారం ప్రకారం.. బంగాళాఖాతంలో ఉత్తర అండమాన్

## మీరెక్కడున్నా హైదరాబాద్ ను, తెలంగాణను ప్రమోట్ చేయండి: సీఎం రేవంత్ రెడ్డి



2

గచ్చిబౌలి ఐఎస్ బీలో నాయకత్వ సదస్సు

హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి

గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందేనని స్పష్టీకరణ

## రాష్ట్రానికి సీఎం ఉన్నారా? లేరా?.. చంద్రబాబుపై వరుదు కళ్యాణి ఆగ్రహం




అమరావతి : మహిళపై హత్యలు, అగాయిత్యాలు జరుగుతుంటే సీఎం చంద్రబాబు, హెూం మంత్రి అనిత సంతాపాలు తెలిపి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి. బద్వేల్‌లో కాలేజీ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి, ఆపై పెట్రోల్ పోసిన ఘటనపై వరుదు కళ్యాణి విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా, సీఎం , డిప్యూటీ సీఎం, హెూం మంత్రి, డీజీపీ ఉన్నారా? లేరా? అని ప్రశ్నించారు. ప్రతి రోజూ మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. మిగతా..2లో

2లో



## మహా కుంభమేళాలో భక్తులకు ఏడంచెల భద్రత..

- 2025 మహా కుంభానికి హాజరయ్యే భక్తుల భద్రత కోసం మొత్తం 37,611 మంది పోలీసులు విధులు నిర్వర్తించనున్నారు
- మహాకుంభానికి ఏడు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు
- మహాకుంభ్ 2025 భద్రత పరంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నిర్భయంగా యాత్రను పూర్తి చేసుకొని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు

న్యూఢిల్లీ : కుంభమేళాలో పాల్గొనడం హిందువుల కల. జనవరి 13న మహా కుంభమేళా మొదలై.. ఫిబ్రవరి 26 వరకు సాగనున్నది. మిగతా..2లో




వీరిలో మహా కుంభమేళా ప్రాంతానికి 22,953 మంది పోలీసులు, కమిషనరేట్‌కు 6,887 మంది, జీఆర్‌పీకి చెందిన 7,771 మంది పోలీసులను నియమించనున్నారు. అదే సమయంలో మహిళా భక్తుల భద్రత కోసం 1,378 మంది మహిళా పోలీసులను నియమించనున్నారు. గత కుంభమేళా కంటే ఈ సారి భారీ సంఖ్యలో పోలీసులను మోహరిస్తున్నారు.

## సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు



2

హైదరాబాద్: ప్రజల్ని ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు మరో ఉద్యమం రావాల్సిందేనని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారంల తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరిగిన అలయ్ బలయ్ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడారు. 'కాంగ్రెస్ వాళ్ల మోసపూరితంగా అధికారం చేజిక్కించుకున్నారు. ఇప్పుడు ప్రజలను గోస పెడుతున్నారు. కరోనా సమయంలోనూ రైతులకు రైతుబంధు పడాలన్న ఆశయంతో నడిచింది కేసీఆర్ ప్రభుత్వం.రూ. 10వేలు వద్దు..రూ. 15వేలు ఇస్తా అన్న రేవంత్ ఏం చేస్తున్నాడు.రేవంత్ రైతు వ్యతిరేకి. యాసంగికైనా రైతుబంధు కావాలంటే అందరూ మిగతా..2లో

# ప్రజలకు రక్షణ కవచంగా పోలీస్ శాఖ

- ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం
- ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ శాఖ
- రాష్ట్రంలో పోలీసు యంత్రాంగాన్ని మరింత బలవపేతం చేస్తాం
- సరికొత్త టెక్నాలజీతో నేరాల నియంత్రణ ప్రతి కేసును సవాల్ గా తీసుకుంటాం
- రౌడీయిజం చేస్తే వారికి అదే ఆఖరి రోజు అవుతుంది
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



విజయవాడ : విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తోందన్నారు. రాష్ట్రంలో పోలీసు యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేస్తామని ఆయన అన్నారు. నేరాలు కూడా కొత్త తరహాలో జరుగుతున్నాయని వాటిని నియంత్రించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తిప్పి కొడతామన్నారు. రౌడీయిజం దౌర్జన్యాలు చేసే వారికి అదే వారికి చివరి రోజు అవుతుందని మాస్ వార్నింగ్ ఇచ్చారు.

ఆడపిల్లలపై అఘాయిత్యం చేస్తే వారు భూమిపై ఉండరాదు

కొన్ని మానవ మృగాలు, మనిషి రూపంలో ఉన్న నరరూప రాక్షసులు ఆడపిల్లలపై అఘాయిత్యాలకు తెగబడుతున్నారని అలాంటివారు భూమి మీద ఉండటానికి అనర్హులని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. చట్టాలు ఉన్నాయి, వాటిపై గౌరవం ఉంది..

## 'నన్ను చంపితే స్వర్గానికి పోతా.. మీరు చస్తే నరకానికి పోతారు'

2లో



"నేను అందరి కోసం పనిచేస్తున్నా.. పని చేస్తూనే ఉంటాను

వేలాది మంది గ్రూప్-1 అభ్యర్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు

మోదీ, చంద్రబాబు, పవన్, కాంగ్రెస్‌లు నాకు శత్రువులు

## జీవో 29 ప్రకారమే గ్రూప్-1 పరీక్ష.. స్పష్టంచేసిన సీఎం రేవంత్




2లో

- పోలీస్ డ్యూటీమీట్ ముగింపులో సీఎం రేవంత్
- గ్రూప్-1పై ఏంచేద్దాం? : మంత్రుల తర్జనభర్జన
- పొన్నం ఇంట్లో మూడు గంటలపాటు మంతనాలు

హైదరాబాద్, : రాష్ట్ర ప్రభుత్వం జీవో-29 ప్రకారమే గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేసిందని, ఆ మేరకే మె యిన్ పరీక్షలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. హైదరాబాద్‌లోని మిగతా..2లో

## గుర్ల గ్రామంలో జరిగింది సహజ మరణాలు కాదు: కూటమి ప్రభుత్వంపై బొత్స విమర్శలు



- విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా ప్రబలిందన్న బొత్స
- ఇవి సహజ మరణాలు కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శలు
- మృతుల కుటుంబాలకు తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్

# చెప్పి చూసిన చంద్రబాబు.. ఇకపై స్ట్రిక్ట్ యాక్షన్ స్టార్ట్!



వివరాలు 2లో..

రూ.22వేల కోట్ల అదనపు ఆదాయం ఇక ఇప్పటికే పోలవరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, టార్గెట్ నిర్దేశించిన చంద్రబాబు.. అమరావతి 2.0ని ప్రారంభించారు. ఈ విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ బాబు దూసుకుపోతున్న వేళ.. కొంతమంది ఎమెల్యేల పనితీరు, వ్యవహారశైలిపై ఆయన అసంతృప్తిగా ఉన్నారని తెలుస్తోంది

- మొదలైన అన్ని హామీలను వరుసగా అమలు చేయడానికి అవిరామంగా కృషి చేస్తున్నారు
- ఎమ్మెల్యేలు ఎవరూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక, లిక్కర్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని ఆయన పదే పదే హెచ్చరించారు!
- ప్రతీ ఒక్క టీడీపీ ఎమ్మెల్యే పనితీరును గుర్తించేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు చంద్రబాబు

ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ సందర్భంగా చంద్రబాబు తనదైన మార్కు పాలనతో ముందుకు కదులుతున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే వృద్ధాప్య పెన్షన్ 4వేలకు పెంచడంతోపాటు, 'ఉచిత' ఇసుక విధానాన్ని తీసుకొచ్చారు.

# విమానాలకు బాంబు బెదిరింపు.. ఒక్క ఫోన్ కాల్ వల్ల ఎంత నష్టమంటే..?

ఢిల్లీ : గడిచిన వారం పది రోజుల్లో దేశీయ విమానయాన సంస్థలకు ఏకంగా 70 బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలోనో, విమానాశ్రయంలోనో బాంబు ఉందని సోషల్ మీడియా ఖాతాల ద్వారా, ఫోన్ కాల్స్ ద్వారా ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. అవన్నీ ఉత్తుత్తి బెదిరింపులే కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ, విమానయాన సంస్థల యాజమాన్యాలు మాత్రం తలపట్టుకుంటున్నాయి. ఇలా బెదిరింపులు వచ్చిన ప్రతిసారీ భారీ మొత్తంలో ఖర్చవుతుండడమే దానికి కారణం. ఒక్కసారి విమానాన్ని ఆపడం కానీ, దారి మళ్లించడం కానీ చేస్తే ఏకంగా రూ.3 కోట్ల దాకా ఖర్చవుతోందని ఆయా కంపెనీలు వాపోతున్నాయి. బాంబు బెదిరింపులు వచ్చిన ప్రతిసారీ ప్రొసీజర్ ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఏ బెదిరింపునూ అలక్ష్యం చేయడానికి వీల్లేదు. వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలతో రిస్క్ చేయలేరు. బెదిరింపులు వచ్చినపుడు విమానం గాలిలో ఉంటే దగ్గర్లోని విమానాశ్రయంలో దింపేయాలి. రన్ వే పైన ఉంటే ఎయిర్ పోర్ట్‌కు దూరంగా తీసుకెళ్లి ప్రయాణికులను దించేసి విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే బాంబ్ స్క్వాడ్‌ను రప్పించడం, చెక్ చేయించడం తదితర వ్యవహారం ఉంటుంది. ఇదంతా జరగడానికి ఎంతలేదన్నా రెండు మూడు గంటలు పడుతుంది. ఆ తర్వాత విమానం తిరిగి గాల్లోకి ఎగరాలంటే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అనుమతి కావాలి. ఆ సమయానికి సదరు ఎయిర్ పోర్ట్‌కు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన విమానాల షెడ్యూల్ చెక్ చేసి, అవసరమైన సర్దుబాటు చేసి ఏటీసీ అనుమతిస్తుంది. దీనికి మరికొంత ఆలస్యం జరుగుతుంది. దీనివల్ల ప్రయాణికులు ఎయిర్ పోర్ట్‌లో ఎదురుచూస్తూ ఉండాలి. నిబంధనల ప్రకారం విమానాన్ని అర్ధాంతరంగా ఆపేస్తే ప్రయాణికులకు హోటల్ వసతి, భోజన సదుపాయాలు, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలు ఆయా విమానయాన కంపెనీలే ఏర్పాటు చేయాలి. తనిఖీలకు, ప్రయాణికులకు చేసే ఏర్పాట్లకు అయ్యే ఖర్చుతో పాటు ఒకవేళ విమానాన్ని దారిమళ్లిస్తే ఇంధన ఖర్చు.. ఇలా అన్ని ఖర్చులు కలిసి విమానయాన సంస్థలకు తడిసిమోపెడవుతుంది. ఈ ఖర్చులకు అదనంగా ప్రయాణికులు వేసే లీగల్ కేసుల తలనొప్పి మరొకటుంది. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లే విమానంలో కొందరు అంతర్జాతీయ ప్రయాణికులు కూడా ఉంటారు. కనెక్టింగ్ ఫ్లైట్స్ బుక్ చేసుకున్న ప్రయాణికులు హైదరాబాద్ టు ఢిల్లీ విమానంలో ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచి మరో విమానంలో వేరే దేశానికి వెళుతుంటారు.ఇలాంటి ప్రయాణికులు తాము ఎక్కాల్సిన విమానం అందుకోలేరు. దీనికి కారణం హైదరాబాద్‌లో తాము ఎక్కాల్సిన విమానం ఆలస్యం కావడమేనని కోర్టుకెక్కుతారు. ఇప్పటికే ఇలాంటి చాలా కేసులను విమానయాన సంస్థలు ఎదుర్కొంటున్నాయి. కొన్నిసార్లు అలాంటి ప్రయాణికులకు నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుంది. ఇలా ఒక్కసారి విమానానికి బాంబు బెదిరింపులు వస్తే రూ.3 కోట్ల దాకా ఖర్చవుతుందని విమానయాన సంస్థలు చెబుతున్నాయి.

# ఈవీఎంలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన ఎలాన్ మస్క్

ఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) లపై స్పేస్ఎక్స్ అధినేత, బిజినెస్ టైకూన్ ఎలాన్ మస్క్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఆరోపించారు. ఓ టెక్ నిపుణుడిగా తనకున్న పరిజ్ఞానంతో ఈ విషయం చెబుతున్నానని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈవీఎంలను ఉపయోగించవద్దని, బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇటీవల పెన్సిల్వేనియాలో జరిగిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎన్నికలకు దూరంగా ఉంచాలని కోరారు. ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు చేతులతో లెక్కించే బ్యాలెట్ పేపర్‌తో జరగాలని అన్నారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

మస్క్ ఏమన్నారంటే..

‘ఓ సాంకేతిక నిపుణుడిగా కంప్యూటర్ల గురించి నాకు బాగా తెలుసు. కంప్యూటర్ ప్రోగ్రాంలను హ్యాక్ చేయడం చాలా సులభం. పేపర్ బ్యాలెట్ విషయంలో ఆ అవకాశం లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలి’ అని మస్క్ అభిప్రాయపడ్డారు. కాగా, ఇండియాలో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన కొన్ని రోజుల తర్వాత ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం ఉందని, వాటి వాడకాన్ని రద్దు చేయాలని ఎలాన్ మస్క్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

# ఏపీకి మరో ముప్పు – ముంచుకొస్తున్న అల్పపీడనం

మొదటి పేజీ తరువాయి

ప్రాం తంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో అక్టోబరు 22, మంగళవారం నాటికి మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే చాన్స్ ఉంది, ఆ తర్వాత అది వాయువ్య దిశగా కదిలి అక్టోబర్24, గురువారం నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఎటు వెళ్తుంది అనే దానిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. ఈ వాయుగుండం ఆంధ్రప్రదేశ్?, పశ్చిమబెంగాల్ మధ్యలో తీరం దాటొచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడ్డాక స్పష్టత వస్తుందని తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడన కారణంగా ఈ నెల 24వ తేదీ తర్వాత ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని వెదర్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ఇక ఆదివారం విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, అనకాపల్లి, కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల ల్లాల్లో కొతేలికపాటి వర్షాలు కురిసే చాన్స్ ఉందని వెల్లడించింది.

ప్రకాశం బ్యారేజీ 70 గేట్లు ఎత్తివేత :-

కృష్ణా వరద ప్రవాహం స్వల్పంగా పెరగడంతో ప్రకాశం బ్యారేజి వద్ద 1.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. నది దాటే ప్రయత్నాలు చేయరాదని.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

# గుర్ల గ్రామంలో జరిగింది సహజ మరణాలు కాదు: కూటమి ప్రభుత్వంపై బొత్స విమర్శలు

అమరావతి : విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా ప్రబలిపోయిందంటూ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. డయేరియా కారణంగా 16 మంది చనిపోయారని మండిపడ్డారు. ఇవి సహజ మరణాలు కాదని, ప్రభుత్వ అలసత్వం వల్ల సంభవించిన మరణాలు అని ఆరోపించారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలని బొత్స డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం దిగజారిందని, తాగునీటి సరఫరా సరిగా లేదని, అందుకే డయేరియా ప్రబలిందని విమర్శించారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని అన్నారు. ఇవాళ గుర్ల గ్రామంలో డయేరియా బాధితులను కలిసి పరామర్శించిన అనంతరం బొత్స ఈ వ్యాఖ్యలు చేశారు.

# మీరెక్కడున్నా హైదరాబాద్ ను, తెలంగాణను ప్రమోట్ చేయండి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ) నాయకత్వ సదస్సుకు హాజరయ్యారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఐఎస్ బీ ఈ ఏడాది ‘నవ్య భారతదేశంలో నాయకత్వం’ అనే అంశాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. “నా ఉద్దేశం ప్రకారం... నాయకులకు రెండు ప్రధాన లక్షణాలు ఉండాలి. అవి తెగువ, త్యాగం. గొప్ప గొప్ప కార్యాలు సాధించాలంటే తెగించి నిర్ణయాలు తీసుకోవాలి. ఐఎస్ బీ విద్యార్థులు అసాధారణ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎస్ బీ విద్యార్థులకు నేనిచ్చే పిలుపు ఏంటంటే... ప్రపంచంలో మీరెక్కడ ఉన్నా హైదరాబాద్ ను, తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా వ్యవహరించండి” అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, ఐఎస్ బీ సదస్సు సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రాంగణంలో ఓ మొక్కను నాటారు.

# సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు

మొదటి పేజీ తరువాయి



సంఘటితం కావాలి. ఆరు గ్యారెంటీ పథకాలు ఏమయ్యాయి రేవంత్. ఫించన్‌లో కూడా దగా చేస్తుండు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి. చీఫ్ మినిస్టర్ కాదు చీటింగ్ మ్యాన్. బోనస్ ఇస్తా అంటివి..ఏడపోయింది? దేవుడి మీద ఒట్టు పెట్టి రాజకీయం చేసే నాయకుడిని ఇప్పటి వరకు నేను చూడలేదు. రేవంత్ రెడ్డి చేసిన పాపాలకు ప్రజల్ని కాపాడు అని లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి వెళితే నాపై కేసు పెట్టారు. నిరుద్యోగులను దేశ ద్రోహుల్లా చూస్తున్నారు.2లక్షల ఉద్యోగాలు ఇస్తా అంటివి ఏమయ్యాయి. జీఓ 29 రద్దు చేయడమే గ్రూప్ 1 సమస్యకు పరిష్కారం.రాజ్యాంగాన్ని అమలు చేస్తా అన్న రాహుల్ గాంధీ ఏడబోయిండు.?ఎన్నికల ముందు వచ్చిన గాంధీలు ఏడబోయారు’అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# చెప్పి చూసిన చంద్రబాబు.. ఇకపై స్ట్రిక్ట్ యాక్షన్ స్టార్ట్!

మొదటి పేజీ తరువాయి



ఇటీవల లిక్కర్ నూతన పాలసీలో భాగంగా.. ప్రైవేటు వ్యక్తులకు మద్యం వ్యాపార బాధ్యతలు అప్పగించారు. / ఈ క్రమంలో దీపావళి కానుకగా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్ల పథకాన్ని ప్రారంభించనున్నారని తెలుస్తోంది. ఇక తల్లికి వందన, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి, రైతులకు ఆర్థిక సాయం మొదలైన అన్ని హామీలను వరుసగా అమలు చేయడానికి అవిరామంగా కృషి చేస్తున్నారని అంటున్నారు. రూ.22వేల కోట్ల అదనపు ఆదాయం ఇక ఇప్పటికే పోలవరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, టార్గెట్ నిర్ధేశించిన చంద్రబాబు.. అమరావతి 2.0ని ప్రారంభించారు. ఈ విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ బాబు దూసుకుపోతున్న వేళ.. కొంతమంది ఎమెల్యేల పనితీరు, వ్యవహారశైలిపై ఆయన అసంతృప్తిగా ఉన్నారని తెలుస్తోంది. ఈ సమయంలో బాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. అవును... కొంతమంది టీడీపీ ఎమ్మెలేల పనీతీరుపైనా, వ్యవహార శైలిపట్ల ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు ఇసుక విషయంలోనూ, ప్రధానంగా లిక్కర్ షాపుల విషయంలోనూ కల్పించుకుంటున్నారని.. ఫలితంగా ప్రభుత్వానికి అప్రతిష్ట కలిగించేలా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. దీంతో... ఈ విషయాలు చంద్రబాబు దృష్టికి వెళ్లడం, ఆయన సీరియస్ గా హెచ్చరికలు జారీ చేయడం తెలిసిందే! ఎమ్మెల్యేలు ఎవరూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక, లిక్కర్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని ఆయన పదే పదే హెచ్చరించారు! అయినప్పటికీ... పలువురు ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రాలేదని.. మరికొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై ఫిర్యాదులు అందుతున్నాయని అంటున్నారు. దీంతో... చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... ఐ.వీ.ఆర్.ఎస్. మెకానిజంని ప్రారంభిస్తున్నట్లు చెబుతున్నారు. ఫలితంగా... ప్రతీ ఒక్క టీడీపీ ఎమ్మెల్యేపైనా ప్రజల అభిప్రాయాన్ని ఎప్పటికప్పుడు తిసుకుంటానని.. మీ మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని చంద్రబాబు హెచ్చరికలు జారీ చేశారు! సమయంలో ప్రతీ ఒక్క టీడీపీ ఎమ్మెల్యే పనితీరును గుర్తించేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు చంద్రబాబు. ఏదైనా తప్పు చేసినట్లు తెలిస్తే.. వెంటనే సంబందిత కమిటీ సదరు ఎమ్మెల్యేని సంప్రదిస్తుందని.. తప్పు పునరావృతం అయితే చంద్రబాబు ఎంట్రీ ఇస్తారని అంటున్నారు. దీంతో... ఇది ఎమ్మెల్యేలకు బిగ్ అలర్ట్ అని.. ఇకపై చాలా జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు పరిశీలకులు. ఇంతకాలం మాటలతో చెప్పిన చూసిన చంద్రబాబు.. ఇలా అయితే పని అవ్వడం లేదని గ్రహించి, యాక్షన్ లోకి దిగినట్లున్నారనే కామెంట్లూ వినిపిస్తున్నాయి.

# ప్రజలకు రక్షణ కవచంగా పోలీస్ శాఖ

మొదటి పేజీ తరువాయి

వాటి ద్వారానే అలాంటివారికి కఠిన దండన తప్పదని హెచ్చరించారు. అమాయకులైన ఆడపిల్లలకు మాయ మాటలు చెప్పి దుర్మార్గులు ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఆడపిల్లలకు విజ్ఞప్తి చేస్తున్నా మనిషి రూపంలోనే రాక్షసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, ఎర్రచందనం, డ్రగ్స్ స్మగ్లింగులు జరుగుతున్నాయన్నారు. వాటిని సమూలంగా నిర్మూలించినందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

“ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. నేరాల నియంత్రణలో రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం.



సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి” అని చంద్రబాబు సూచించారు.

పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం.

సర్వే రాళ్లపై బొమ్మలకు తగలేసి..సీసీ కెమెరాలకు రూ.700కోట్లు ఇవ్వలేకపోయారు

# రాష్ట్రానికి సీఎం ఉన్నారా? లేరా?.. చంద్రబాబుపై వరుదు కళ్యాణి ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఆడపిల్లను పెట్రోల్ పోసి చంపితే ఎందుకు ఆ కుటంబాన్ని ఎందుకు పరమర్శించలేదు. కూటమికి ఎందుకు ఓట్లు వేశామా అని మహిళలు భాద పడుతున్నారు. రాలేదా అనే అనుమానం కలుగుతుంది. మహిళపై హత్యలు అగయిష్టంలో ఆన్ పిట్ హోం మంత్రి ఉన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా త్యాలు జరుగుతుంటే సీఎం చంద్రబాబు, హోం మంత్రి సంతాపాలు తెలిపి చేతులు దులుపుకున్నారు. వీకెండ్ అయితే చాలు పక్క రాష్ట్రాలకు సీఎం, డిప్యూటీ సీఎం వెళ్ళిపోతున్నారు. దిశా యాప్ ఉంటే మహిళపై దాడులు జరిగేవి కాదు. రాజకీయ దురుద్దేశంతో దిశా యాప్ పోలీస్ స్టేషన్‌లను నిర్వీర్యం చేశారు. ఆడపిల్లను బైటకు పంపాలంటే తల్లి దండ్రులు భయపడుతున్నారు.

# మహా కుంభమేళాలో భక్తులకు ఏడంచెల భద్రత..

మొదటి పేజీ తరువాయి



ప్రపంచం నలుమూలల నుంచి హిందువులు మహా కుంభమేళాకు తరలిరానున్నారు. ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహా కుంభమేళాకు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భారీ భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఈ సారి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఏడు అంచెల్లో భద్రత కల్పించనున్నారు. ఇందులో 37వేల మందికిపైగా పోలీసులను మోహరించనున్నారు. జాతర సమయంలో 10 రకాల భద్రతా కార్యకలాపాలను సైతం నిర్వహించనున్నారు. భక్తుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. కుంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవల, సీఎం యోగి స్వయంగా ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి మహా కుంభానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతకు సంబంధించి అధికారులతో ముఖ్యమైన సమావేశం నిర్వహించి సన్నాహాలను సమీక్షించారు. ప్రతి స్థాయిలో భక్తుల భద్రతకు సంబంధించి కచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సీఎం యోగి ఆదేశాల మేరకు అధికారులు మహాకుంభానికి ఏడు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే కాకుండా సకాలంలో స్పందించేలా ఏర్పాట్లుండాలని ఆదేశించారు.

ఏడంచెల భద్రత ఇలా..

కుంభోత్సవాలకు యూపీ ప్రభుత్వం ఏడెంచల భద్రత కల్పిస్తున్నది. తొలి రౌండ్‌లో ఆరిజిన్ పాయింట్ వద్ద తనిఖీలు చేపడుతారు. రెండోరౌండ్‌లో రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేస్తారు. మూడోరౌండ్ రాష్ట్ర సరిహద్దుల వద్ద సమగ్రంగా తనిఖీలు జరుగుతాయి. నాల్గో రౌండ్‌లో జోన్ సరిహద్దులు, టోల్ ప్లాజాల వద్ద సోదాలు సాగుతాయి. ఐదోరౌండ్‌లో ప్రయాగ్‌రాజ్ కమిషనరేట్ సరిహద్దులో తనిఖీలు చేస్తారు. ఆరవ అంచెలో ఔటర్ ఫెయిర్ ఏరియాలో తనిఖీలు, ఏడో రౌండ్‌లో ఇంటీరియర్, ఐసోలేషన్ కార్డెన్ సెర్చ్‌లు కొనసాగుతాయి. 2025 మహా కుంభానికి హాజరయ్యే భక్తుల భద్రత కోసం మొత్తం 37,611 మంది పోలీసులు విధులు నిర్వర్తించనున్నారు. వీరిలో మహా కుంభమేళా ప్రాంతానికి 22,953 మంది పోలీసులు, కమిషనరేట్‌కు 6,887 మంది, జీఆర్‌పీకి చెందిన 7,771 మంది పోలీసులను నియమించనున్నారు. అదే సమయంలో మహిళా భక్తుల భద్రత కోసం 1,378 మంది మహిళా పోలీసులను నియమించనున్నారు. గత కుంభమేళా కంటే ఈ సారి భారీ సంఖ్యలో పోలీసులను మోహరిస్తున్నారు. 2013 మహాకుంభమేళాలో 22,998 మంది పోలీసులను మోహరించగా.. గతంలో పోలిస్తే 14,713 మందిని అదనంగా నియమించనున్నారు. 2019 అర్ధ కుంభ్‌మేళాలో 27,550 మంది పోలీసులతో పోలిస్తే 10,061 మంది పోలీసులను అదనంగా వినియోగిస్తున్నారు. ఇందులో సివిల్ పోలీసులు 18479 మంది, మహిళా సిబ్బంది 1,378 మంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది 1,405 మందిని వినియోగించనున్నారు. ఇక సాయుధ పోలీసులు 1158, మౌంటెడ్ పోలీస్ 146 మంది, రవాణా శాఖ నుంచి 230 మంది, ఎల్ఐయుకు 510 మంది, వాటర్ పోలీస్ 340 మంది, హోంగార్డులు 13,965 మందిని మోహరిస్తారు. ఇంటెలిజెన్స్ యూనిట్ నిమిషానికో నివేదిక అందించనున్నది.

భద్రత వ్యూహం సిద్ధం

మహాకుంభ్ 2025 భద్రత పరంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నిర్భయంగా యాత్రను పూర్తి చేసుకొని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో పాటు, ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే ప్రతి వ్యక్తి కార్యకలాపాలకు సంబంధించి భద్రతా సిబ్బంది పూర్తి నిఘా వేసి ఉంచనున్నారు. వివిధ విభాగాల పోలీసులు స్థానిక నిఘా విభాగాలతో నిరంతరం టచ్‌లో ఉంటూ పర్యవేక్షిస్తారు. కుంభమేళ సమయంలో 10 రకాల బందోబస్తును కూడా నిర్వహిస్తారు. దీంతో భక్తులు అడుగడుగునా రక్షణ లభించనున్నది. ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన సీసీటీవీ కెమెరాల ద్వారా ఫొటోలు, గుర్తింపు, టీఎస్‌పీ (టెక్నికల్ సర్వీస్ ప్రొవైడర్) ద్వారా పర్యవేక్షణ జరుగనున్నది.

# జీవో 29 ప్రకారమే గ్రూప్-1 పరీక్ష.. స్పష్టంచేసిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

పోలీస్ అకాడమీలో జరిగిన ‘పోలీస్ డ్యూటీ మీట్-2024’ ము గింపు కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. పోలీస్ సిబ్బంది పిల్లలకోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండి యా పోలీస్ స్కూల్‌ను ప్రారంభిస్తామన్నారు. జీవో-29 ప్రకారమే ప్రిలి మ్స్ ఫలితాల్లో 1:50 ప్రకారం మెయిన్‌కు సెలెక్ట్ చేశామని తెలిపారు. కోర్టు లు కూడా ప్రభుత్వం చేపట్టిన పరీక్ష వి ధానాన్ని సమర్థించాయని గుర్తుచేశా రు. సోమవారం నుంచి గ్రూప్-1 ప రీక్షలు జరుగుతాయని అభ్యర్థులం తా హాజరుకావాలన్నారు. ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై కేసులు పెట్టొద్దని పోలీసులకు సూచించారు.

మంత్రుల తర్జనభర్జన

జీవో 29ను రద్దు, గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయాలని పెద్ద సంఖ్య లో అభ్యర్థులు ఆందోళనకు దిగడంతో ప్రభుత్వ పెద్దలు ఆలోచనలో పడినట్టు తెలిసింది. నిరసనలను దృష్టిలో పెట్టుకొని మెయిన్ పరీక్షలపై ఏం చేయాలని మంత్రుల్లో చర్చ ఉత్పన్నమైనట్టు సమాచారం. ఇందులో భా గంగా శనివారం రాత్రి హైదరాబాద్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహే శ్ కుమార్‌గౌడ్, పలువురు మంత్రు లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. చర్చల్లో మంత్రులు దా మోదర రాజ నర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ పాల్గొన్నారు. వీరంతా గ్రూప్-1 పరీక్షలు, జీవో 29 అంశం, అభ్యర్థుల విజ్ఞప్తులు, అభ్యంతరాలు, వాయిదా సాధ్యాసాధ్యాలపై సుదీర్ఘం గా చర్చించినట్టు తెలిసింది.

వాయిదా కోరిన పీసీసీ చీఫ్?

గురువారం గ్రూప్-1 అభ్యర్థుల తో మాట్లాడిన సందర్భంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వారికి ఇచ్చి న హామీ మేరకు ఈ పరీక్షలు వా యిదా వేయాలని మంత్రులను కోరినట్టు తెలిసింది. శనివారం భారీస్థాయిలో ఆందోళన జరగడం, అందుకు ప్రతిపక్షాలు కలిసి రావడంతో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వస్తుందనే అంశాన్ని మహేశ్‌కుమార్ గౌడ్ చర్చల్లో ప్రస్తావించినట్టు తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్‌కు ఈ విషయంలో అస్త్రాన్ని ఇచ్చామని బాధపడుతున్న కొందరు మంత్రులు సైతం.. ఇదే అంశాన్ని ప్ర స్తావించినట్టు తెలిసింది. పరీక్షలు క చ్చితంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం, ఏర్పాట్లు కూడా పూ ర్తవడంతో తాజా పరిణామాలపై మం త్రులు తర్జనభర్జన పడ్డట్టు తెలిసింది.

న్యాయపరంగా వెళ్లాలనే చర్చ

జీవో 29పై న్యాయపరంగా ముం దుకు వెళ్తే ఎలా ఉంటుందనే అంశాన్ని కూడా మంత్రులు చర్చించిచట్టు తెలిసింది. ఇప్పటికిప్పుడు పరీక్షలు వాయిదా వేస్తే పరిణామాలు ఏంటి? లేదా జీవోలో మార్పులు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయి? అనే అంశం పై చర్చించినట్టు సమాచారం. అభ్యర్థులెవరికీ నష్టం జరగదని బుజ్జగిస్తూనే పరీక్షలపై ముందుకు వెళ్లేలా నేడు మీడియా ముఖంగా సమగ్ర ప్రకటన విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

# ‘నన్ను చంపితే స్వర్గానికి పోతా.. మీరు చస్తే నరకానికి పోతారు’



ఢిల్లీ: కొందరు తనను చంపాలని చూస్తున్నారని.. అందుకే ప్రధాని మోదీ, అమిత్‌లకు సెక్యూరిటీ కోసం లేఖ రాశానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ఢిల్లీలో ఆదివారం ఆయన మీడియాతో? మాట్లాడుతూ.. “నన్ను చంపితే స్వర్గానికి పోతా.. మీరు చస్తే నరకానికి పోతారు” అంటూ వ్యాఖ్యానించారు. “నేను అందరి కోసం పనిచేస్తున్నా.. పని చేస్తూనే ఉంటాను. కేసులు వేస్తున్నా.. కోర్టుల్లో పోరాడుతున్నా.. ఎన్నో కేసుల్లో స్టేలు తీసుకొస్తున్నా. కేసులు వెనక్కి తీసుకోవాలని బెదిరింపులు వస్తున్నాయి. మోదీ, చంద్రబాబు, పవన్, కాంగ్రెస్‌లు నాకు శత్రువులు. వేలాది మంది గ్రూప్-1 అభ్యర్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు. అభ్యర్థులపై పోలీసు దాడులు బాధాకరం. వారిని గాయపరచడం సరైందా?” అంటూ కేఏ పాల్ ప్రశ్నించారు.

**అశోక్‌నగర్‌లో మరోసారి ఉద్రిక్తత..**

“పరిపాలన చేత కాకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి. వేలమందినీ ఎందుకు కొడు తున్నారు? ఇల్లీగల్ అర్డర్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. పోలీసులు పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి మారాలి. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగేలా చేస్తున్నారు” అని కేఏ పాల్ నిలదీశారు.

# ఘనంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం....



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్ ) విలేఖరి - రవికుమార్ : అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేయబడిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 1959లో, లద్దాఖ్‌లో ఇండియా చైనా బోర్డర్ వద్ద చైనీస్ ట్రూప్ అంబుష్ చేయగా ఆ కాల్పుల్లో 10 మంది భారత జవానులను మృతి చెందడంతో దేశవ్యాప్తంగా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అని తెలియచేసారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో 214 మంది పోలీసులు అమరవీరులైనారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరు(నరేంద్ర, గణేష్) పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి అమరవీరులైనారు. ఈరోజు నుంచి వచ్చే 11 రోజుల పాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు డిపార్ట్మెంట్ వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ గారు హామీ ఇచ్చారు. అమరవీరుల పవిత్ర ఆత్మ శాంతించాలని, దేశంలో విధి నిర్వహణలో మరణించినటువంటి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ... దేశ సార్వభౌమాధికారాన్ని, దేశ పౌరుల ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు ప్రదర్శించిన త్యాగాలను స్మరించుకునే రోజు అని తెలియజేశారు. పోలీసు శాఖలో ఉద్యోగం స్వీకరించిన నాటి నుండి ప్రమాదకరమైన ఘటనలు ఎదుర్కొంటూ దేనికి కూడా జడవకుండా/బెదరకుండా తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ఈ ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో అసువులు బాసిన కూడా వారిని రక్షించే గొప్ప ధైర్యము కలిగినటువంటి వృత్తి. పోలీసు శాఖలో పని చేసే ప్రతి అధికారి నిత్యము తన కోసం కాకుండా ప్రజల కోసమే, మేము ఈ సమాజంలో ఉన్నాము అనే భరోసా సమాజానికి కలిగేటట్టుగా అందరూ చేస్తున్నటువంటి తీరుకి మనస్ఫూర్తిగా పోలీసు శాఖ సిబ్బందిని అభినందించారు.అనంతరం పి. శ్రీదేవి 271 (ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్) తూర్పుగోదావరి జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించినారు. ఈ సందర్భంగా ఆమె భర్త శేష ప్రసాద్ గారికి అడిషనల్ కార్పస్ ఫండ్ క్రింద లక్ష రూపాయలు, ఆదరణ పథకం కింద లక్ష రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ కింద 25 వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేసినారు.అనంతరం వి. (శ్రీనివాసరావు-606) తూర్పుగోదావరి జిల్లా (ఏ ఆర్) విభాగం నందు పనిచేస్తూ అనారోగ్య కారణాల రీత్యా మరణించినారు. ఈ సందర్భంగా వారి యొక్క సతీమణి నాగమణికి అడిషనల్ కార్పస్ ఫండ్ కింద రావలసిన లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ పి. ప్రశాంతి, ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ శ్రీ చిన్ని రాములు, మున్సిపల్ కమిషనర్ శ్రీ కేతన్ గార్గ్, అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) శ్రీ అల్లూరి వెంకట సుబ్బరాజు గారు, ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీ అనసూరి శ్రీనివాసరావు, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.

## రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం





టంగుటూరు, మండల్ రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : టంగుటూరుకు చెందిన రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ మరియు జిల్లా అందత్వ నివారణ సంఘం ఒంగోలు వారి సహకారంతో, టంగుటూరు లోని చెల్లెమ్మ తోటలో గల మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మందిరం ఆవరణంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ రావూరి తిరుమల రాధాకృష్ణ మాట్లాడుతూ, స్వర్గీయ రావూరి వినీల 17వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత 17 సంవత్సరాల నుండి ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వాళ్లకు పెదకాకాని (గుంటూరు)లోని కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ వారి శంకర కంటి వైద్యశాల నందు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రావూరి చంద్రశేఖర్ వారి ఫౌండేషన్ సభ్యులు మరియు శంకరా కంటి వైద్యశాలకు సంబంధించిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ గాంతీ చేతన లక్ష్మి , పి ఆర్ ఓ ఏ రవికాంత్ మరియు వారి పారా మెడికల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ సమస్యలపై ఈ నెల 25న జిల్లా జనరల్ బాడీ

### ఏఐటీయూసీ నేత తాటిపాక మధు



రాజమండ్రి, అక్టోబర్ 21: (శుభోదయం న్యూస్) రిపోర్టర్ - రవికుమార్: జిల్లాలో అస్త వ్యస్తంగాఉన్న మున్సిపల్ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25 న రాజమండ్రి తాడితోట అంబల్ల సూర్యారావు భవన్ లో జరిగే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక సీతంపేట మస్టర్ కార్మికుల సమావేశము లో మధు మాట్లాడుతూ రాజమండ్రి లో జనాభా ప్రాతిపదికన కార్మికుల సిబ్బందీ ని పెంచాలని మధు డిమాండ్ చేసారు ఆప్కోస్ ను రద్దు చేయాలని మున్సిపల్ వారసత్వాన్ని కాపాడాలని ఆయన కోరారు అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులు ను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు 25 న జరిగే జనరల్ బాడీ సమావేశం కు ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట ప్రధాన కార్యదర్శి పి సుబ్బరాయుడు హాజవుతున్నారని వక్తులగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రేఖ భాస్కర్ రావు లు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు రెడ్డి రమణ , దుర్గమ్మ, ముత్యాల దుర్గ ప్రసాద్,పోలేరమ్మ , గిరి, మురళి తదితరులు పాల్గొన్నారు..

## బిలకూటక్షేత్రంలో తూర్పురాజగోపుర మహాద్వారా ప్రతిష్ట





(శుభోదయంన్యూస్), బిట్రగుంట: బోగోలు మండలంలో ప్రఖ్యాతపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కొండబిట్రగుంట శ్రీబిలకూటక్షేత్రప్రసన్నవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం తూర్పు రాజగోపుర మహాద్వారప్రతిష్టను, దాతలు మన్నెమాలసుకుమార్ రెడ్డి, ఈతముక్కలచంద్రశేఖరరెడ్డి కుటుంబసభ్యులఆధ్వర్యంలో పండితులవేదమంత్రోచ్ఛరణలనడుమ వైఖాసన ఆగమశాస్త్రానుసారం శాస్త్రోక్తంగానిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారిదేవస్థానంతూర్పు రాజగోపురనిర్మాణానికి తాను1.5 లక్షలు, చంద్రశేఖరరెడ్డి 50 లక్షలుఖర్చు చేస్తున్నామన్నారు. అనంతరం ధ్వజస్తంభంవద్దగలబలిపీఠాలు, తూర్పుమెట్లమార్గం తన సొంతఖర్చులతోనిర్మించి రెండుమూడునెలలలో స్వామివారికి అంకితమిస్తామన్నారు. గతంలో దేవస్థానంఅభివృద్ధికి తిరుమల తిరుపతిదేవస్థానం స్థపతులసూచనలతో ఆగమ శాస్త్రానుసారం మాస్టర్ ప్లాన్ తయారుచేశామని త్వరలోకావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి కూడా దేవస్థానం మాస్టర్ ప్లాన్ అందజేసి రాజకీయాలకుఅతీతంగా స్వామివారిఆలయఅభివృద్ధికి కృషిచేస్తామన్నారు. పై కార్యక్రమంలోఆయనకుటుంబ సభ్యులతోపాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కొండమీదకానరాని శ్రీవారినగ? పూజారి సస్పెన్షన్!



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలు మండలంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సుమారుమూడులక్షలు విలువగల 45 గ్రాముల బంగారుపూసలదండ మాయమయిన విషయం ఆలస్యంగావెలుగులోనికివచ్చింది. జూలై24వ తేదీ దేవస్థానం నగలతనిఖీఅధికారిచంద్రమౌళిఆధ్వర్యంలోచేపట్టిన బంగారునగలలెక్కింపుసందర్భంగా ఈవిషయంబయటకువచ్చింది. దేవస్థానంనగలనమోదురిజిస్టరుకు, నగలనుసరిపోల్చిచూసినపుడు బంగారుపూసలదండకానరాని విషయాన్ని అధికారులుగుర్తించారు. స్వామివారిఅలంకరణకై నగలు పెట్టెతాళాలు గుడిపూజారి వేదగిరి లక్ష్మీనరసింహాచార్యులువద్ద ఉండడంతో ఆయనను బాధ్యుడిగాగుర్తించి ఈనెల19వ తేదీనసస్పెండ్ చేసి వివరణ కోరినట్లు దేవస్థానంముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ సోమవారంతెలిపారు. జూలై 24నవిషయం బయటపడితే మూడునె లల పాటుచర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురుఅనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. గతంలోకూడా పూజారిపై పలుఆరోపణలు ఉన్నట్లుతెలిసింది. ఈవిషయమై పూజారిని వివరణకోరగా దేవస్థానాలలో నగలుకనిపించకుండాపోయే సంఘటనలుసర్వసాధారణమని, బుధవారం నగనుతిరిగి దేవస్థానానికిఅప్పగిస్తానన్నాడు. దేవస్థానంరిజిస్టరులో నమోదు చేయించకుండా, నేరుగా సమర్పిస్తున్నకానుకలలోఎన్ని క్రైంకర్యాలుజరుగుతున్నాయో అని భక్తులుఅనుమానంవ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై ఈవో మాట్లాడుతూ భక్తులుదేవస్థానం కార్యాలయంలోసమర్పించే కానుకలను రిజిస్టర్లోనమోదు చేయించి విధిగారసీదు పొందాలని కోరాడు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు అజరామరం

### వెలకట్టలేని సేవలు పోలీసులవి :

### యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, ఆకు పాటి వెంకటేష్





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): రాత్రి పగలు అనే తేడా లేకుండా తమ కుటుంబాల కన్నా నిత్యం ప్రజల మానప్రాణాల కోసం ఎనలేని కృషి చేస్తున్న వ్యవస్థ పోలీస్ వ్యవస్థని కనిగిరి ఏంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ లు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను పట్టణ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భోజనం తింటున్న సమయంలోనైనా ఒక ఫోన్ కాల్ వస్తే అలాగే లేచి వెళ్లే పరిస్థితి పోలీసులకు ఉందని, వారి కుటుంబాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న పోలీసుల పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ఉండాలని, వారితో సోదర భావంతో మెలగాలని వారన్నారు. పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన వారిలో మెంటా నరసింహారావు, పిడుగు శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, నీరుకట్టు నాయబ్ రసూల్, కొండిశెట్టి రమణయ్య, రామిశెట్టి సునీల్, ఉమ్మడిశెట్టి శ్రీను, దర్శి ఏడుకొండలు, షేక్ సంధాని, యలమందల రహిముల్లా, నల్లబోతుల వెంకటేశ్వర్లు, సరాబు చంద్ర , కావేరి రసూల్, స్వయంకృషి నాయబ్ రసూల్, ఎం హుస్సేన్ రావు యాదవ్, స్థానిక పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎవరికి ఏ కష్టం వచ్చినా కావాలి పోలీస్...!

### సమాజ సేవలో తరిస్తున్న పోలీసులందరికీ అభినందనలు : టి కిషోర్ బాబు (సబ్ ఇన్స్పెక్టర్ పామూరు)



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కుటుంబం కన్నా సమాజమే మిన్న అనే సూక్తితో పోలీస్ వ్యవస్థ నడుస్తుందని ఏ సమయంలో ఎలాంటి ఆపద వచ్చిన ముందుగా స్పందించే ది పోలీస్ అని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా కిషోర్ బాబు ఆధ్వర్యంలో పామూరు పట్టణంలో పట్టణ ప్రజలు, కాలేజీ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను, పోలీసుల కృషిని స్థానిక ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై రాత్రి పగలు అనే తేడా కూడా లేకుండా కుటుంబ సభ్యుల కన్నా పోలీస్ స్టేషన్ కే ఎక్కువ సమయం కేటాయిస్తూ నిరంతరం కృషి చేస్తున్న పోలీసులను ఆయన అభినందించారు. ఎంతోమందికి ప్రత్యక్షంగా న్యాయం, సహాయం చేయగలిగిన వృత్తి పోలీస్ అని, పోలీస్ గా విధులు నిర్వహించడం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ మరియు సిబ్బంది, పామూరు ఏఎస్ఐ ముల్లా, వెంకటనారాయణ, అశోక్, కుంభ శ్రీనివాసరావు, చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, ఉమాదేవి, యాట శేఖర్, నాగేంద్ర పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ,

### జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం సంయుక్తంగా డిమాండ్.....



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్ )విలేఖరి రవికుమార్ : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ, జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం సంయుక్తంగా డిమాండ్ చేసింది. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంటింటికి డప్పు కొట్టి సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని నమ్మబలికి తీరా అందులో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు.సూపర్ సిక్స్ మోసమని ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి పథకం కింద ప్రతి మహిళకు రూ 1500, బడికెళ్ళే పిల్లలకు రూ.15 వేలు, నిరుద్యోగ యువతకు నెలకు 3000 ఇస్తామని సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను ఏం చేశారని ప్రశ్నించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ ఎప్పుడు "మలవుతుందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు వాలంటీర్లకు పదివేల జీతం పెంచుతామని చెప్పిన పార్టీలు అందుకు విరుద్ధంగా వాలంటీర్లనే తొలగించడం మోసం కాదా అనిప్రశ్నించారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి నియోజకవర్గం నుంచి వెయ్యి పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుడతామని వెల్లడించారు... పీసీసీ అధికార ప్రతినిధి అమర్ జహా బేగ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మద్యం పై చూపే మక్కువను మహిళల ఉచిత బస్సు సౌకర్యంపై చూపడం లేదని ఆక్షేపించారు. ఉచిత ఇసుక అని ప్రకటించిన కూటమి ప్రభుత్వం వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేసి తన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ దేవుడెరుగు, కనీసం సింగిల్ రన్ కూడా ఈ ప్రభుత్వం చేయలేక పోతోందని ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఆందోళన కారులు పల్లె వెలుగు బస్సులను కొంత సేపు ఆపు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ అరుణకుమారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోత శారద, డాక్టర్ వడయార్, పట్నాల శ్రీనివాస్, డాక్టర్ వై.శ్రీనివాస్, బిల్డర్ చిన్న చింతాడ వెంకటేశ్వరరావు. బత్తిన చంద్రరావు, వై.సత్యనారాయణ, జాలా నటరాజు, సాకా పుల్లా రావు, ముప్పిడి శ్రీను, కొండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిలో పంచాయతీ కార్యదర్శి అక్రమంగా భవన నిర్మాణాలకు అనుమతులు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): గెడ్డ వాగులో అక్రమ నిర్మాణం వెనకాల చాలా కథలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. గ్రామకంఠంలో గ్రామ కార్యదర్శి ప్లానింగ్ ఇవ్వాలి. అలాంటిది దీనికి సంబంధం లేని విషయంలో కూడా కూడా ప్లానింగ్ అప్రూవల్ ఇస్తున్నారుమ్ అసలు ఫస్ట్ ఫ్లోర్ సెకండ్ ఫ్లోర్ ప్లానింగ్ అప్రూలు గ్రామ సెక్రటరీ ఇవ్వాలి అలాంటిది ఫోర్త్ ఫ్లోర్. టెంట్ హౌస్ వరకు ప్లాన్ అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన పట్టించుకోలేని కార్యదర్శి సచివాలయ సిబ్బంది. ఈయన కూడా ముడుపులు తీసుకొని నోరు మీదకు లేని మౌనంగా ఉండిపోయారు. అసలు అధికారులు ఏం చేస్తున్నారు ఇంత హవాలా జరిగిన సరే ఎందుకు పట్టించుకోలేదు రాజకీయ నాయకులు ఒత్తిడా లేక డబ్బులు సంపాదించడమా గవర్నమెంట్ ఆదాయం కొల్లగొట్టడమా ప్రభుత్వ జీతాలు సరిపోక ఇంకా సంపాదించుకోవడమా. ఎప్పుడు మారుతారని ప్రజాసంఘాలు గగ్గోలు పెడుతున్నారు .ఇప్పటికే రెవెన్యూ అధికారులు వీఆర్వోలు వల్ల పరువు పోతుందని ఇదే జాబితాలో పంచాయతీ కార్యదర్శులు కూడా చేరార నే విషయం ప్రజలందరికీ తెలుసు అయినా ఈ దందాలు మాత్రం ఆగడం లేదు చేతికి దొరికిందే చాలు జేబు నింపుకొని ఏమి అడగనట్టుగా మౌనంగా ఉండిపోతూ కట్టు కదలల్లుతూ అలా అలా వస్తున్నారు తప్ప కొద్దిగా కూడా ఉద్యోగం మీద భయం లేదు .ప్రభుత్వం మారిన వీల్ల తీరు మాత్రం మారలేదు అందుకే వీళ్ళు హవాలా పెరిగిపోతుంది. ఉద్యోగం మీద భయమే లేదు కనీసం పరువు పోతుందని కూడా తగ్గట్లేదు. పత్రికలో వచ్చిన వార్తలు కూడా లెక్కచేయడం లేదు.అధికారులు మాత్రం భారీ ముడుపుల తో కాజేస్తున్నారు వీళ్ళు మాత్రం కొంతలో కొంత వీలు జేబులు నింపుకుంటున్నారు ఇన్ని ప్రభుత్వ స్థలాలన్నీ మాయమైపోతున్నాయో కనీసం లెక్కలేదు ఎప్పుడు మారుతాదని తీరు ప్రజా సంఘాలు, ప్రజలందరూ ఆందోళనలో ఆందోళనచేస్తున్నారు.

## తాసిల్దార్ కు వ్యతిరేకంగా ఫిర్యాదు విచారణకు స్వీకరించిన లోకాయుక్త న్యాయస్థానం




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన . పరవాడ మండలంలో ప్రభుత్వ భూములను, నీటి ప్రవాహ భూములను, సామూహిక భూములకు సంబంధించి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పరవాడకు సంబంధించి తేదీ.15-05-2024 న విశాఖపట్నం జిల్లా, రెవిన్యూ మరియు సర్వే అధికారులకు అనకాపల్లి జిల్లా రెవెన్యూ మరియు సర్వే అధికారులకు, పరవాడ మండల రెవిన్యూ మరియు సర్వే అధికారులకు మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల ప్రాంతీయ కార్యాలయాలు వారికి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలియజేయడమైనది.మేము సమర్పించుకున్న ఫిర్యాదులపై ఏం చర్యలు చేపట్టారనే విషయమై తేదీ.19-07-2024న సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరగా సంబంధిత ప్రభుత్వ శాఖల వారు సమాచారమిచ్చేందుకు నిరాకరించారు.సర్వే నిబంధనలు పాటించని, నీటి ప్రవాహ భూములకు, ప్రభుత్వ భూములకు నష్టం కలిగించే భూముల 'రీ' సర్వేను పునః సమీక్ష చేయుటకు సంబంధిత అధికారుల వారికి తగు ఆదేశాలు ఇప్పించి పరిరక్షించాలని నీటి ప్రవాహ భూములకు భూముల 'రీ' సర్వేలో నష్టం కలిగించిన తాసిల్దార్ డొంకాడ శాంతి భూషణ్ రావు కు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త న్యాయస్థానం వారికి తేదీ.13-08-2024న ఫిర్యాదు సమర్పించుకోవడమైనది.సంబంధిత సంస్థవారు తమ ఫిర్యాదును విచారణకు స్వీకరించి కంప్లైంట్ నెంబర్.1097/2024/బి1 నమోదు చేసి యున్నారు. సంబంధిత ఫిర్యాదుపై విచారణ నివేదికను సమర్పించమని ఆదేశములు జారీ చేసి యున్నారు.

## యర్రగొండపాలెంలో పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారయణ, (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలంలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం పై వ్యాపారాలు చేస్తున్న మాఫియా కోట్లకు కోట్లు గడిస్తూ ఈ రేషన్ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే కొందరు అధికార పార్టీ నాయకులు రేషన్ డీలర్లతో కుమ్మకై పేదలకు ఇవ్వాల్సిన బియ్యం ఎగుమతి చేస్తూ వారి జేబులు నింపుకుంటున్నారు.రేషన్ షాపు డీలరు తన కోటాలోని సగం భియ్యమే రేషన్ షాపుకు తెచ్చుకుంటు మిగతా సగం పౌరసరఫరాల గోధాములోనే ఉంచి మిగతా సగం మాత్రమే తెచ్చుకొని లబ్దిదారులకు డబ్బులిచ్చి మొత్తం తెగనమ్మి డబ్బు సంపాదిస్తున్నారు.... ప్రభుత్వం పేదలకు ప్రజాపంపిణి ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి.. రేషన్ డీలర్లు, దళారుల తో చేతులు కలిసి సొమ్ము చేసుకుంటున్నారు. దళారులు రాత్రి వేళల్లో సరిహద్దులు దాటించి లక్షలు సంపాదిస్తున్నారు.. యర్రగొండపాలెం మండలంలోని రేషన్ డీలర్లు ఒక గ్రూప్ గా ఏర్పడి తమ వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నారు.. రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి నేరుగా కిలో రూ 10 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యంను అనుకూలమైన సమయంలో బియ్యం దందా చేసే వ్యక్తి కి కిలో రూ 20 చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూన్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత రెవెన్యూ, పౌర సరఫరా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారి ఉన్నాకూడా చేసేది ఏమిలేక అధికార పార్టీ నాయకులకు భయపడి మౌనంగా ఉండిపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీ చేసే పరిస్థితి లేదు.అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారించడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డీలర్లు ప్రతి నెల సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టజెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి ,ప్రజా పంపిణీ వ్యవస్థ పై పర్యవేక్షణ కరువు.ప్రజా పంపిణీ వ్యవస్థ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్ల అక్రమ దందాకు అడ్డు లేకుండాలెకుండగా పోతుంది. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు తీసుకుంటున్న క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. రేషన్ డీలర్లు కొనుగోలు చేసిన బియ్యం క్వింటాళ్ల కొద్దీ దళారులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు కానీ పౌరసరఫరా శాఖ అధికారులు కానీ ఏనాడు రేషన్ షాపులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. రేషన్ డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ యంత్రాలు తీసుకువచ్చింది. అయినా కూడా వారి దందా మాత్రం ఆగడం లేదు. వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాల్సిఉన్నా డీలర్ బియ్యం లేవు అయిపోయినవని చెప్పడంతో చేసేది ఏమిలేక డీలర్ల వద్ద డబ్బులు తీసుకోవడం తప్పడంలేదు. ఈ విషయం తెలిసిన కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం షాపులను తనిఖీ చేయడం లేదు. రాత్రి వేళల్లో డీలర్లు షాపుల నుండి దళారులకు విక్రయిస్తున్నారు.. బియ్యం దందా అధికార పార్టీకి చెందిన వారు కావాడంతో పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ బియ్యం దందాలో దళారులు, డీలర్లు లాభాలు గడిస్తున్నారు.అధికారులు తనిఖీలు చేయకపోవడం కారణంగానే రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని బలంగా విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల్లో జరుగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గుంతల మయమైన రోడ్డు..





త్రిపురాంతకం, మండల రిపోర్టర్ - గుత్తా ముర్తయ్య (శుభోదయం న్యూస్): మేడిపి. వయా ఎండూరి వారి పాలెం. సంగం తండా ఆర్ &,బి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న. బైకులు. పాదా చారులు. జారీ క్రింద పడుతున్నారు. రోడ్డంతా చాలా దారుణంగా గుంతలు గుంతలుగా ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉన్నది. స్త్రీలు. చిన్నపిల్లలు. నడవాలంటే పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. పొలాలకు వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

## గెడ్డ వాగులుపై కొనసాగుతున్న ఆక్రమనలు

### పట్టించుకోని ఇరిగేషన్ మరియు రెవిన్యూ అధికారులు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ సెంటర్ సమీపంలో ఉన్న గెడ్డ వాగు ఆక్రమణలపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు వెళ్లిన పట్టించుకోకపోవడంతో స్థానిక విఆర్ఓ సత్యనారాయణ అక్రమార్కులతో చేతులు కలిపి సర్వేనెంబర్: 206 పక్క ప్లాన్ ప్రకారం గెడ్డ వాగు ఆక్రమణకు సహాయం. గెడ్డవాగు ఆక్రమణలపై ప్రశ్నించిన మీడియా వాళ్లకి తప్పుడు సమాధానాలు ఇస్తున్న వీఆర్వో గంధవరపు సత్యనారాయణ. గెడ్డ వాగు కబ్జా చేసేవారికి రెవెన్యూ అధికారులు ఆదివారం సెలవు వస్తుంది అప్పుడు మీరు రాత్రి సమయంలో ఎవరికీ తెలియకుండా అక్రమాలను తీసుకువచ్చిన అంటూ మొదలు పెట్టుకోమని సలహా ఇచ్చినట్లు ఇక్కడ ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే సర్వే నెంబర్లులో ఈ అక్రమ నిర్మాణదారుడు గెడ్డ వాగు కబ్జాకు పాల్పడితే గత వీఆర్వో పోలిశెట్టి వెంకటేశ్వరరావు తగు చర్యలు తీసుకున్నారు .అయితే మళ్లీ అతి తెలివిగా పాత కొత్త ఇద్దరు విఆర్వోలు ఒకటైపోయి గడ్డపాకు కబ్జాదారుల నుండి రెండు లక్షల తీసుకున్నట్టు ప్రజలు అంటున్నారు.దీని మీద కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారి తాహసిల్దార్ అంబేద్కర్ దృష్టికి ఆక్రమణ విషయం వెళ్లిన ఎందుకు చర్యలు తీసుకోలేదని దానిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో ఏమైనా ఆయనకి వాటా ఉందా అని ప్రజలు అనుకుంటున్నారు. ఈగెడ్డ వాగు కబ్జా పై జిల్లాస్థాయి రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ఆక్రమనలు తొలగించి గెడ్డబాగును రచించాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

## దళితులపై దౌర్జన్యము చేసిన అగ్రకుల భూస్వామి ఎమ్ కృష్ణమనాయుడుపై....

### ఎస్సి ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి - డి.పి పోలయ్య డిమాండ్




నెల్లూరు జిల్లా ప్రతి నిధి (శుభోదయం న్యూస్ ):అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సైదాపురం మండలం జోగిపల్లి గ్రామంలోని దళితులు సాగుచేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను దౌర్జన్యముగా తగలబెట్టి దళితులు పై దుర్భాషలాడి దౌర్జన్యము చేసిన అగ్రకుల భూస్వామి మేకల కృష్ణమనాయుడు పై (ఎస్సి ఎస్టీ అట్రాసిటి) కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని దళితులు సాగుచేస్తున్న అసైన్మెంటు భూముల పై అక్రమంగా ఇచ్చిన సెటిల్మెంటు పట్టాలను రద్దు చేయాలనీ డిమాండు చేస్తూ సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టరు కార్యాలయము వద్ద దళితులతో కలిసి ధర్నా చేసి కలెక్టరు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.పి.పోలయ్య మాట్లాడుతూ జోగిపల్లి గ్రామములో సర్వే నెం.15 లో 15.52 ట్లు ఎకరాల భూమి ఆదూరి రమణయ్య పేరున కలిగివున్నది అన్నారు.సదరు భూమిలో ఎస్టేట్ అబాలిష్ యాక్ట్ సీలింగ్ యాక్ట్ ద్వారా 26.10.1976 న సర్వే నెంబర్ 15-2 లో 8 ఎకరాలు భూమిని ప్రభుత్వం స్వాధీనము చేసుకున్నది.సదరు సర్వే నెం.15-1 లో 8 ఎకరములు భూమిని దళితులకు అసైన్మెంటు పట్టాలుగా మంజూరు చేసియున్నారు అని అన్నారు.అధికార పార్టీ అండదండా లతో దళితులు సాగుచేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను దౌర్జన్యముగా తగలబెట్టి దళితులు పై దౌర్జన్యము చేసి దుర్భాషలాడిన అగ్రకుల భూస్వామి మేకల కృష్ణమనాయుడు పై (ఎస్సి ఎస్టీ అట్రాసిటి) కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.అంతేగాకుండా దళితులు సాగుచేస్తున్న అసైన్మెంటు భూములపై మేకల కృష్ణమ నాయుడు అనుచరులకు ఇచ్చిన అక్రమ సెటిల్మెంటు పట్టాలను రద్దు చేసి దళితులకు యాజమాన్యహక్కు కల్పించి దళితులకు రక్షణ కల్పించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.అలాగే జోగిపల్లి గ్రామములోని భూ రీ సర్వే లో గుర్తించిన ప్రభుత్వ బంజరు మిగులు పోరంబోకు భూములను పేదలకు పంపిణీ చేయాలనీ అయన డిమాండు చేశాడు.లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులతో పాటు భూ ఆక్రమణల కొనసాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమములో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎమ్ అంకయ్య జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య ప్రగతిశీల మహిళా నాయకులు గడ్డం రమణమ్మ యశోదమ్మ శారదలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా నిలుస్తున్న గ్రామ ప్రజానీకం....



తుగ్గలి, మండల రిపోర్టర్ - మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో అనాధలు గా అయినటువంటి పిల్లలకు అండగా నిలుస్తున్న చుట్టుపక్కల గ్రామాలు పత్తికొండ మండలం చందోలి గ్రామం వెంకటేశ్వర రెడ్డి 5000, గోవర్ధన్ రెడ్డి 5000, డి రంగస్వామి 2,500,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సైన్యం 6000, శ్రీకృష్ణ యూత్ 6000, హైదరాబాద్ రాజప్ప టీం 10,000 అనాధ అయినటువంటి పిల్లలకు అండగా నిలిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ విధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లోటు తీర్చాలని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుతున్నాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వాల్మీకి అంజి, హెూసూర్ రామచంద్ర, మీసేవ రాముడు, దేవరఇంటి వెంకటరాముడు,గొల్ల రామయ్య, నక్క చెన్నకేశవులు, మంగలి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.ఈ అనాధ పిల్లలకు సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రామానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయం చేస్తారని కోరారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### పోలీస్ పటాలయం ఇంచార్జ్ కమాండెంట్ డి నాగేశ్వరప్ప





సిద్ధవటం, మండల రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : చిందిన నెత్తిటి దారుల అమలు వీరులకు లాల్ సలాం చేస్తూ పోలీసుల అమరు వీరుల త్యాగాలను మరవలేని విషయమని11 వ ఏపీఎస్పీ పోలీస్ పటాలయం ఇంచార్జ్ కమాండెంట్ డి నాగేశ్వరప్ప తెలియజేశారు,సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఇంచార్జ్ కమాండెంట్ నాగేశ్వరప్ప, ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివి ఆదర్శమని అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు, ప్రతి ఏడాది అక్టోబర్,21 పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని వాడి త్యాగాలను స్మరించుకుంటూ జరుపుకుంటున్నామని దేశ సరిహద్దుల్లో నిరంతరం విధి నిర్వహణలో కాపలాగా ఉన్న కొంతమంది జవాన్లు సైన్యంతో దేశం కోసం పోరాడి తమ ప్రాణాలు అర్పించారని ఆయన అన్నారు ధర్మాన్ని కాపాడుతూ న్యాయం కోసం శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా శత్రు సైన్యంతో పోరాడి అనువులు బారిన పోలీసు అమరవీరుల త్యాగాలు తమకు ఆదర్శమని వారి కుటుంబాలకు అండగా ప్రతి ఒక్కరు నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్, ఆర్,కెరాజు, శ్రీనివాసరావు, ఫారెస్ట్ రేంజర్ కళావతి, మహిళ వైద్యాధికారి, దివ్య రాణి,బెటాలియన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ మండల పరిసరాల్లో సమస్యలపై ప్రభుత్వం ఆదుకోవాలి

### ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు,కె కృష్ణం నాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా,పరవాడ మండలం,కేంద్రమైన . దేశపత్రిపాలెం, జీవీఎంసీ పరిధిలో ఉన్న, సాయి నగర్ కాలనీ,పరిస్థితి చాలా దారుణంగా ఉంది, మామూలు టైం లోనే అక్కడ యొక్క ప్రజలు తిరగడానికి గాని, వాహనాలు తిరగడానికి గాని, చాలా ఇబ్బంది పడుతుంటారు, అటువంటిది ఈమధ్య కురుస్తున్న భారీ వర్షాలకు ఆ ప్రాంతానికి సంబంధించిన వీధిలైన్లు అన్నీ కూడా చెరువులుగా తయారవుతున్నాయి,అక్కడ ఇండ్లన్నీ వర్షం నీటితో పూర్తిగా మునిగి జలమంతం అవుతున్నాయి,ఆ ప్రాంత ప్రజలు పొట్టకూటి కోసం పరిశ్రమలకు వెళ్లడానికి గాని, పిల్లలు స్కూల్ కి వెళ్లడానికి గాని,



నిత్యవసర వస్తువులు తెచ్చుకోవడానికి గాని,చాలా ఇబ్బంది పడుతున్నారు, ఆ ప్రాంతానికి సంబంధించిన కొంతమంది యువతి యువకులు జ్వరాల బారిన పడుతున్నారు, ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలకులు వెంటనే చర్యలు తీసుకుని, ఆ ప్రాంతానికి సంబంధించిన వీధిలైన్లు రోడ్లు, వర్షం నీరు పోయేటట్టుగా వీధి కాలవల ఏర్పాటు చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించి, కూటమి ప్రభుత్వ పాలకులకు, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం,ఉపాధ్యక్షులు,కె కృష్ణం నాయుడు ఒక ప్రకటనలో తెలియపరుస్తున్నాను.

## మా గ్రామంలో బ్రాందీ షాపు వద్దు బాబోయ్

### ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన మహిళలు



సిద్ధవటం, మండలం రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సాయి నగర్ గ్రామంలో మద్యం షాపు నియమించవద్దని ఆ ప్రాంతం మహిళలు సోమవారం మండల కేంద్రమైన సిద్ధవటం నందు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు నూతన మద్యం పాలసీ ద్వారా సాయి నగర్ లో గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల తప్ప తాగి గ్రామాల్లో సమస్యలు వస్తాయని నియమ నిబంధన ప్రకారం మద్యం షాపు నియమించాలని మా గ్రామంలో మద్యం షాపు వద్దు బాబోయ్ అంటూ మహిళలు తెలియజేశారు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు సిద్ధవటం మండలంలో 5 మద్యం షాపులు ఉన్నాయని ఎండోమెంట్ పరిధిలో ఉన్న గుడికి, పాఠశాలకు100 మీటర్ల దాటి మద్యం దుకాణం ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని పల్లె ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఉప్పరపల్లి, సాయి నగర్ లో మద్యం దుకాణం గృహాల మధ్య ఏర్పాటు చేశారని ఆ ప్రాంత మహిళలు తెలియజేశారని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండాఉండాలని నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## పొగాకు బోర్డులో రైతులకు అవగాహన సదస్సు



టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : టంగుటూరు కొండపి రోడ్డులోని పొగాకు వేలంకేంద్రం ఆవరణంలో రైతులకు సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబంధన మేరకు పొగాకు పంట పండించాలని బ్యారన్ కు 2.22 లేక 5.5 హెక్టార్లలో పంట సాగుకు అనుమతిచ్చామన్నారు. బ్యారన్ కు 4,175 కేజీల పరిమితిని




ఇచ్చామని అనధికార బ్యారన్స్ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా రైతులకు పొగాకు బోర్డు మరియు సి టి ఆర్ ఐ శాస్త్రవేత్తల సిఫారసు మేరకు అధిక దిగుబడినిచ్చే వంగడాలను మాత్రమే సాగు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో చౌడు నేలల్లో పొగాకు పంట పండించరాదన్నారు. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి రైతు బ్యారన్ వద్ద విధిగా 10 మొక్కలను నాటి వాటి పరిరక్షణకు పాటుపడాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని రక్షించిన వాళ్లమవుతామన్నారు. అదేవిధంగా 2024 - 25 పంట కాలానికి ప్రొటక్షన్ పాలసీని నివారించడం జరిగిందన్నారు. ఈ సదస్సులో క్షేత్రస్థాయి అధికారి ఉపేంద్ర ఐటీసీ మేనేజర్ పి రాజశేఖర్ జిపిఐ మేనేజర్ ఉన్న%శీ% శ్రీనివాస్ పిఎస్ఎస్ మేనేజర్ ఏ రామాంజనేయులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పొగాకు రైతులు రైతు నాయకులు మరియు బోర్డ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## విధి నిర్వహణలో విశ్రాంతి ఎరుగని యోధులు పోలీసులు



ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): ప్రజలకి ఏ కష్టం వచ్చినా భగవంతుని కన్నా ముందు గుర్తొచ్చేది పోలిసేనని , తాను కంట కునుకు తీయకుండా ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడే పోలీసులకు యావత్ ప్రజానీకం ఋణపడి ఉంటుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నగరంపాలెం కూడలిలోని అమరవీరుల స్తూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఏ వృత్తిలోనైనా, ఉద్యోగంలో అయినా సమయపాలన ఉంటుందన్నారు. పోలీస్ ఉద్యోగంలో మాత్రం క్షణం కూడా విశ్రాంతి దొరకదని అయినా యోధుల్లా శాంతి భద్రతలను సదా కాపాడుతుంటారని కొనియాడారు. విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు, అనిర్వచనీయ సేవలు అజరామరమన్నారు. మన రేపటి కోసం తమ నేటిని ఫణంగా పెట్టి పోరాడుతున్న పోలీసులకు కొండంత అండగా నిలుస్తున్న వారి కుటుంబ సభ్యులకు సమాజం సదా కృతజ్ఞతగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దళవాయి కిషోర్ , నగర కార్యదర్శిలు మహబూబ్ భాషా , బందారు రవీంద్ర, వద్దే సుబ్బారావు , స్టూడియో బాలాజీ , సలాం , బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమణలకు గురైన కారంపూడి మండల విద్యాధికారి కార్యాలయం

### రోజుల తరబడి చెప్తున్న మిల్లర్లు తొలగించని మిల్లరు యజమానులు



కారంపూడి, మండలం రిపోర్టర్ – కె. సాగర్ (శుభోదయం న్యూస్): కారంపూడి మండల విద్యాధికారి కార్యాలయాన్ని కొందరు మిల్లరు యజమానులు మిల్లరు స్టాండ్ గా మార్చారు. రోజుల తరబడి వారికీ చెప్తున్న వాటిని అక్కడ్నుంచి తొలగించడం లేదు, మురుగు కూడ అక్కడే నిలిచి విపరీతంగా దుర్వాసన వస్తుంది. పంచాయతీ అధికారులు కూడా పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారు. అధికారుల కార్యాలకై ఈ విధంగా ఉంటే, సామాన్య ప్రజల జీవన పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఉహించుకోవచ్చు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభివృద్ధి వైపు వేగంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్తుంటే అధికారులు, స్థానిక నాయకులు మాత్రం వారి మాటలను బేఖాతరు చేస్తున్నారు.ఒకవైపు కేంద్రం నుండి మరో మూడు సంవత్సరాలలో జమిలి ఎన్నికలు ఉంటాయని సంకేతాలు వస్తున్న, నాయకులు మాత్రం అభివృద్ధిని ప్రజలలోకి తీసుకొనివెళ్లే ప్రయత్నం చెయ్యట్లేదని వినికిడి, ఇప్పటికైనా కూటమి నాయకులు, అధికారులు మండలాన్ని, గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రేషన్ డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు: ప్రత్తిపాటి

### నాదెండ్లలో ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి )అక్టోబర్ 21: చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో రేషన్ డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రత్తిపాటి పుల్లారావు. కొన్నిచోట్ల రేషన్ బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారని, రేషన్ ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిని సస్పెండ్ చేయడం కూడా జరుగుతుందన్నారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముందుగా నాదెండ్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.50 లక్షల వ్యయంతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన నియోజవర్గమంతా రేషన్ సరకులు సక్రమంగా అందించాలని అన్నారు. పప్పులు , నూనెలు సహా ఏవీ పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత రేషన్ డీలర్లు, అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వస్తున్నామని ఈ వారం గత ప్రభుత్వంలో చేసిన సర్వేలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. రైతులు తమకు రీసర్వే చేయించమని కోరుతున్నారని, 10, 20, 30, 40 సెంట్ల చొప్పున తగ్గాయని వారంతా తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఆ తప్పులు సరిచేయమని అధికారులను ఆదేశించామన్నారు. డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన అవినీతిపైనా ఫిర్యాదులు అందాయన్నారు. అవన్నీ ఆడిట్ చేసి అవకతవకలు జరిగితే రికవరీ చేయమన్నట్లు చెప్పారు. రికవరీ చేయని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. విద్యుత్, అభివృద్ధి, ఆర్థికపరమై న సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకొని అన్నీ పరిష్కరిస్తామ న్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు జనవరిలో అందజేస్తామన్నారు. అలానే చంద్రబాబు ఉచితంగా ఇసుక అందిస్తున్నారన్నారు. ఇకపై ఎక్కడ ఇసుక ఉన్నా నేరుగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో తీసుకెళ్లవచ్చన్నారు. ఇసుక తరలింపుపై ఎలాంటి పరిమితులు లేవని, 30 టన్నులు తీసుకెళ్లినా 40 టన్నులు తీసుకెళ్లినా అడ్డుకోవద్దని చెప్పారని, వాహనం పరిమితి ఎంత ఉంటే అంత తీసుకెళ్లే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. అదేవిధంగా వైన్స్ దుకాణాలూ నిబంధనల మేరకు కొనసాగాలని, అన్నింటిని తీసుకొచ్చి ఎమ్మెల్యేకు చెడ్డపేరు చూడతామంటే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పార్టీలో, కూటమిలో ఎవరు తప్పు చేసినా స్థానిక ఎమ్మెల్యేకు చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. చెడ్డపేరు రాకుండా కూటమి ప్రభుత్వంలో ఉన్న ప్రతిఒక్కరూ సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, కూటమి ప్రభుత్వం లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లినా ఖర్చు పెట్టి ఉంటే వారందరికి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా చేస్తామన్నారు. ఖర్చు పెట్టిన మొత్తం ఇవ్వలేకపోయినా 50%వరకు ఇస్తున్నారన్నారు ప్రత్తిపాటి.

## ప్రతి సమస్య పరిష్కారం కావాలి..



చిలకలూరిపేట: పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి )అక్టోబర్ 21: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 105 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు.ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో పోలీసుల త్యాగాల ఫలమే మన సురక్షా సమాజం: ప్రత్తిపాటి

### పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 21: నేడు మనమంతా భద్రంగా ఉంటోన్న సురక్షా సమాజం ఎంతోమంది పోలీసుల త్యాగాల ఫలమే అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. పగలు రాత్రి అన్న తేడా లేకుండా 365 రోజులు, 24 గంటలు ప్రజల భద్రత



కోసం అందుబాటులో ఉండే ఏకైక విభాగం పోలీస్ అని కొనియాడారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పోలీస్ ఉద్యోగమంటేనే ఒక సవాలు అన్నారు. ఒకపక్క శాంతిభద్రతలు పరిరక్షిస్తూనే.. మరోపక్క ప్రజలకు నిత్యం అండగా ఉన్నామనే భరోసా అందించాల్సి ఉంటుందన్నారు. పల్లెలు, పట్టణాలు, నగరాలు ఇలా ఎక్కడ నివసించే ప్రజలకైనా ఏ ఆపద వచ్చినా వారికి వెంటనే గుర్తుకొచ్చేది పోలీసులే అని తెలిపారు. 24 గంటలు ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడేందుకు తమ జీవితాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్నారని కొనియాడారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు చూపుతున్న చొరవ ప్రశంసనీయమైందని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వాటిని గౌరవించడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. గత ప్రభుత్వంలో వారి సంక్షేమం, అవసరాలను పూర్తిగా విస్మరించి నా... కూటమి ప్రభుత్వంలో తిరిగి పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఒత్తిళ్లు లేని పనివిధానం ద్వారా ప్రజలకు చేరువయ్యే అవకాశం కల్పిస్తున్నామని, రాజకీయాలకు అతీత ంగా శాంతిభద్రతల పరిరక్షణకే ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి కూడా స్పష్టంగాఆదేశించి న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి నాలుగు నెలలుగా విడతల వారీగా దొంగతనం

### 37 లక్షల నగదును చోరీ చేసిన పని మనిషి

### కేసును చేదించిన మంగళగిరి రూరల్ పోలీసులు



ఏపీ స్టేట్ బ్యూరో – కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) గుంటూరు జిల్లా:డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి, పని చూపించిన యజమాని ఇంటికే కన్నం వేసిన ఘటన మంగళగిరిలో వెలుగు చూసింది .మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు బైపాస్ పక్కన గల మిడ్ వ్యాలీ సిటీలో ఓ డాక్టర్ ఇంట్లో చెంగపు వెంకటరమణ అనే మహిళ పనిమనిషిగా చేరి సుమారు 37 లక్షల రూపాయల నగదు, ఒక డైమండ్ నల్లపూసల గొలుసును చోరీ చేసింది .కాగా ఈ ఏడాది జులై నెల నుండి దశల వారీగా కొద్ది మొత్తంలో నగదు దొంగిలిస్తున్న పనిమనిషి చేతివాటానికి డైమండ్ నల్లపూసల గొలుసు చెక్ పెట్టిందిదరు చోరీ ఫిర్యాదుపై మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. నిందితులు దొంగిలించిన నగదును, చోరీ నగదుతో కొనుగోలు చేసిన వస్తువులను రికవరీ చేసి మీడియాకు ప్రదర్శించారు ఈ సందర్భంగా డిఎస్పి మురళీకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చోరీ ఘటనకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు .ఈ సమావేశంలో మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్తులకు సంజీవని



రెంటచింతల, మండల రిపోర్టర్– పల్చూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచన మేరకు రెంటచింతల గ్రామానికి చెందిన బోయిన లక్ష్మమ్మకు వైద్య ఖర్చుల కోసం రూ.76,572 మంజూరు అయింది. అందుకు సంబంధించిన చెక్కును టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధితురాలికు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదల పాలిట సీఎం సహాయ నిధి ఆపద్బాంధవిలా ఆదుకుంటోందని అన్నారు. ప్రమాదాల్లో తీవ్ర గాయాలపాలైన వారు, ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు చికిత్స చేయించుకునే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవని అన్నారు. అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన తమ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరు చేయడం వల్ల కొంత ఊరట కలిగిందని, సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారు లక్ష్మమ్మ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఓరుగంటి ఇన్నారెడ్డి,మూలి రాయుడు, మొండెద్దు శౌర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు






నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పెరేడ్ కమాండర్ నాగభూషణం వద్ద నుండి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం %ూ=% డిఎస్పీ శ్రీనివాసులు విధి నిర్వహణలో మరణించిన వారి వివరాలను అందరికీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన పోలీస్ కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందికి అందరికి నమస్కారం విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకొనుటకు ప్రతి సంవత్సరము అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తున్నాము.దేశ మరియు రాష్ట్ర భద్రత కోసం పగలనక, రేయనక విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది డ్యూటిని విజయవంతముగా నిర్వహించడములో భాగంగా తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేశారు,చేస్తూనే ఉన్నారు.ఈత్యాగాలను,సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవ యొక్క అర్థాన్ని,పరమర్థాన్ని గుర్తిస్తూ వీరిని కొనియాడుట మన అందరి కర్తవ్యము అని పేర్కొన్నారు.

## మార్కెట్ లో ఆన్లైన్ మొరాయింపు



ఖమ్మం, జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): అధికారుల పర్యవేక్షణ లోపంతో ఖమ్మం పత్తి మార్కెట్లో ఆన్లైన్ కొనుగోల్లు కొనసాగడం లేదు.ఇదే అదునుగా దళారులు అందిన కాడికి బుక్కేస్తున్నారు.ఖమ్మం పత్తి మార్కెట్లో సోమవారం రోజున ఆన్లైన్ పనిచేయకపోవడంతో నిలిచిపోయిన కంప్యూటర్ కాన్. ఇదే ఆధునిక భావించిన దడవాయిలు అధికారులు దళారులు. మాన్యువల్ గా చిట్టీలపై కాంటాలు వేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ఆన్లైన్ కాంటాలు కొనసాగితేనే రైతుకు మద్దతు ధర లభించడం అంతంత మాత్రమే. అలాంటిది ఆన్లైన్ కాంటాలు కొనసాగాక పోవడంతో రైతులకు కాగితాలపై కాంటాలు వేస్తూ మాయ చేస్తున్నారు. ఉదాహరణకు ఒక పత్తి బస్తా ఆన్లైన్ కాటా వేస్తే 38, 39 కేజీలు వస్తే మాన్యువల్ కాంటాలో 36,37 కేజీలు చూపిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారు.అసలే అధికారుల పర్యవేక్ష లోపంతో నడుస్తున్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్,దానికి తోడు ఆన్లైన్ కాంటాలు లేకపోవడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నిర్వహణ పై ఓ కన్ను వేసి మిర్చి, పత్తి మార్కెట్లను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ రైతులు కోరుతున్నారు.

## సమన్వయంతో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి మండల గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలంతా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టి కృషితోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుసాధించే విధంగా కార్యాచరణ ఉండాలని ఆయన అన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు. తమ గ్రామాలలో ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు,గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు పార్టీకి వ్యతిరేకపరమైన కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని కరాఖండీగా హెచ్చరించారు.

## మెట్పల్లి జర్నలిస్టులకు కోరుట్లలో ఇళ్ల స్థలాలు కేటాయించడం వెనుక ఆంతర్యం ఏంటి ?




కోరుట్ల(శుభోదయం న్యూస్ ): మెట్పల్లి జర్నలిస్టులు అన్నదమ్ముల వలె పరిశీలించి ఉంటున్న తరుణంలో మెట్పల్లి జర్నలిస్టులకు కోరుట్లలో ఇళ్ల స్థలాలు కేటాయించి వారి మధ్య గొడవలు సృష్టించేందుకు కొంతమంది పన్నిన కుట్రలో భాగమేనని తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి డబ్ల్యూజెఏ) రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం మెట్పల్లి ప్రాంతంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ వారికి కోరుట్లలో ఇళ్ల స్థలాలు కేటాయించి కలసి ఉన్న ఇరువురి మధ్య అంతర్యం ఏర్పరచి గొడవలు సృష్టించేందుకేనని స్పష్టం చేశారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ఆలోచన ఉన్నవారు మెట్పల్లి జర్నలిస్టులకు మెట్పల్లిలో కోరుట్లలో ఉన్న వారికి కోరుట్లలో కేటాయించి ఒక చక్కని వాతావరణంలో జర్నలిస్టుల మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని టైగర్ అలీ నవాబ్ హితవు పలికారు కోరుట్ల లో కొంతమంది స్వార్థపరులు అనర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి అర్హులకు అన్యాయం చేస్తున్నారని అర్హులైన వారికి అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని కొంతమంది ఆడుతున్న ఈ నాటకం రెండు పట్టణాల ప్రజలు గమనిస్తున్నారని వారిని అర్హులైన సీనియర్ జర్నలిస్టులు ఎప్పటికైనా ప్రశ్నిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి అర్హులైన వారందరికీ అధికార పార్టీ నాయకులతో పాటు కోరుట్ల శాసనసభ్యులు ఇళ్ల స్థలాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. మెట్పల్లి లో పనిచేసే జర్నలిస్టులు కోరుట్లలో ఇల్లు తీసుకోవడానికి సుముఖంగా లేనప్పటికీ వారికి ఇక్కడ ఇస్తామని చెప్పి గుడాలకు దారి తీసే ప్రయత్నాలు చేయడం మెట్పల్లి జర్నలిస్టులు గమనించారని వారు కూడా చాలామంది ఇక్కడ ఇల్లు ఉంటే మిగతా అన్ని పనులకు 9 కిలోమీటర్ల దూరంలోని మెట్పల్లికి, సమీప గ్రామాలకు వెళ్లాలంటే మరీ చాలా ఇబ్బందిగా మారనుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ కోరుట్లలో జర్నలిస్టుల కోసం నిర్మించిన ఇళ్లనన్నిటిని కోరుట్ల వారికి కేటాయించి మెట్పల్లి వారికి మెట్పల్లి ప్రాంతంలో కేటాయించినట్లయితే ఏ సమస్య లేకుండా అందరికీ సమన్యాయం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగరావు చొరవ చూపి రెండు పట్టణాల జర్నలిస్టులకు న్యాయం చేకూర్చడం వలన జర్నలిస్టు కుటుంబ సభ్యులందరూ వారిని గౌరవించుకుంటారని పేర్కొన్నారు.

## సీఎం కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక సద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సియం కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఫిర్యాదులకు సంబంధించి సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని 72 గంటలకు మించి ఒక్క గ్రీవెన్స్ కూడ పెండింగులో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన ఫిర్యాదులు, సరైన ఎండార్స్ చేయని అధికారులకు మెమోలు జారీ చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు ఏదేని శాఖకు సంబంధించినది కాకపోతే సంబంధిత శాఖకు తక్షణమే ఫార్వర్డ్ చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో పెండింగ్లో ఉన్న 46 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి 1337 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:

1)అవుకు మండలం ఎనకండ్ల గ్రామం నివాసి ఎం రామయ్య సర్వేనెంబర్ 492లో మా నాన్నగారి పేరిట ఉన్న ఎకరా పొలం గత 13 సంవత్సరాల నుండి మా తమ్ముడు అనుభవిస్తున్నాడని సంబంధిత పొలాన్ని ఇద్దరు అన్నదమ్ములకు పంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) గడివేముల మండలం గడిగిరెవుల గ్రామ ప్రజలు ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న నీళ్ల ట్యాంక్ ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలనివ్కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

శుభోదయం

మంగళవారం - 22 -అక్టోబర్-2024

## ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం, జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ%శీ%లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్క లేటర్, ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు. రెండు ప్లాట్ ఫాంలపై కలియతిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కొత్తగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసుకున్న ఎంపీ స్పందిస్తూ..స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయివేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి.. టోకెన్ ధరలు తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధిక రుసుమును తగ్గించేలా రైల్వే జీఎంతో మాట్లాడుతానని తెలిపారు.రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫాం పై..పదుల సంఖ్యలో లగేజీల్తో ఎదురుచూస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పలకరించారు. తాము పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు వారంతా తెలిపారు. కైసే హో.. అచ్చే హో. యహాపర్ సహులతే కైసే హై( ఇక్కడ సౌకర్యాలు బావున్నాయా) అంటూ..ఆరా తీశారు.ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురాస్త రెడ్డి పరిశీలించి వస్తుస్త్రడగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలాపై పడిపోయిన మహిళా ప్రయాణికురాలిని ప్లాట్ ఫాం పైకి చేర్చగా.. ఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణి అనే ఈమెకు ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెన్డెంట్ తో ఫోన్లో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి. ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో – శ్రీనివాస్ (శుభోదయం న్యూస్)అక్టోబర్ 21: బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శివం గారి సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని బీజేవైఎం నాయకులు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు డిగ్రీ, పీజీ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే డిగ్రీ, పీజీ ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుంది అన్నారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని బీజేవైఎం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి దిలీప్ పల్లె సదానందం పర్స సమ్మయ్య సందీప్ అక్క పెల్లి క్రాంతికుమార్ సంతోష్ విజయ్ ఫహీమ్ వరప్రసాద్ మరియు యువ మోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమర వీరులకు ఘన నివాళులు




సింగరాయకొండ, (శుభోదయం న్యూస్ ): పోలీస్ అమరవీరుల దినోత్సవన్ని సింగరాయకొండ పోలీసులు ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు




అర్పించారు. తదుపరి సింగరాయకొండ పోలీస్ స్టేషన్ నుండి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంలో సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ మహబూబ్బాషా, కానిస్టేబుల్స్ భాస్కర్, సుమన్, నారాయణ, తిరుపతి, మహిళా పోలీస్ భారతి తదు ఇతరులతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రాజీనామా చేసి నామీద గెలువు... సత్తిరెడ్డికి సవాల్ విసిరిన టీడీపీ అధ్యక్షులు పయ్యావుల



ఎర్రగొండపాలెం, నియోజకవర్గం ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): దమ్ముంటే చాపల మడుగు సర్పంచి సత్తిరెడ్డి సర్పంచి పదవికి రాజీనామా చేసి నీ పంచాయతీలో నేను పోటీ చేస్తా నా మీద గెలువుఅని పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ సవాల్ విసిరారు.నిన్న వైసీపీ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే తాటిపర్తి ఆరోపణలు పూర్తిగా అసత్యం అని, మీ పక్కనే దొంగలను ఉంచుకొని టీడీపీ నాయకులపై ఆరోపణలు మోపడంపై మండిపడ్డారు.ఇసుక, మద్యం, భూకబ్జాలు వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్యఅనీ మాకు వర్గాలు లేవు మాది ఒకటే వర్గం తెలుగుదేశం పార్టీ వర్గం – నీకు ఎన్నికలలో డబ్బుకు ఆశపడిన వారే మీరు అనే వర్గం.వైసీపీ సత్తిరెడ్డి నీకు సవాల్ విసురుతున్న... దమ్ముంటే రాజీనామా చెయ్ నీమీద గెలిచి చూపిస్తా భూ ఆక్రమణలు, దోపిడీలు సత్తిరెడ్డి ఖాతాలో ఉన్న అక్రమాలు అన్ని ఆధారాలతో సహా మాకు దగ్గర ఉన్నాయి.దందాలు, దౌర్జన్యాలు జరిగింది మీ వైసీపీ హయాంలో తాటిపర్తి దానిపై ఇప్పటికే విచారణ చేయమని అధికారులను కోరాము.మీ పక్కన ఉన్న వ్యక్తులు చేసిన దందాలు, దౌర్జన్యాలు, ఆక్రమణలు, కబ్జాలు మీరు తెలుసుకుని మాట్లాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చేకూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 32 వార్డు టిడిపి ఇంచార్జ్ కొండా శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



నంద్యాల,మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల తెలుగుదేశం పార్టీ 32 వార్డు టిడిపి ఇంచార్జ్ కొండా శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కొండా శ్రీనివాస్ యాదవ్ తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కొండా శ్రీనివాస్ యాదవ్ ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు.అలాగే కొండా శ్రీనివాస్ యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, ఇసుక చాంద్ , అలీ , షాకీర్ , షబ్బీర్ , అనుపూరి ఈశ్వర్ , సైలాబ్ , ఎబినేజర్ , అక్బర్ , అడ్వకేట్ రాజేశ్వర్ రెడ్డి , అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి , బషీర్ , బాలు తదితరులు పాల్గొన్నారు.

## సుజన చౌదరి ఆదేశాలతో సైడ్ డ్రెయిన్ పనుల ప్రారంభం



వెస్ట్ రిపోర్టర్ కృష్ణారావు :(శుభోదయం న్యూస్ )విజయవాడ : 49వ డివిజన్ పరిధిలోని పెనుమాక దేవదాసు వీధిలో బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ స్థానిక మహిళలతో కలిసి సోమవారం సైడ్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాల మేరకు నాలుగున్నర లక్షల వ్యయంతో పెనుమాక దేవదాసు వీధిలోని సైడ్ డ్రైన్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులలో నాణ్యత, ప్రమాణాలు పాటించి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుజనా ఆదేశించారన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఏ ఈ ప్రసాద్, కూటమి నేతలు బడుగు వెంకన్న, కొమర కిరణ్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో : శ్రీనివాస్ (శుభోదయం న్యూస్)అక్టోబర్ 21: పత్రికా మరియు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు రైతు రుణమాఫీ జరగలేదని రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు 2014 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని 7 విడతల వారీగా చేయడంతో చేసిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోలేదన్నారు 2018 ఎన్నికల సమయంలో 2019లో రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రభుత్వం 2021 వరకు రుణమాఫీ ఊసే ఎత్తలేదన్నారు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల చేసిన రుణమాఫీ 50 శాతానికి మించలేదన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు గతంలో వారి ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి మోసం చేసి పారిపోయే పార్టీ కాదని ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రైతు భరోసాను అందిస్తామని సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ? 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు అబద్ధాలు చెప్పడం మోసం చేయడంలో ఆ పార్టీకి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ పత్రికా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సాయి మనోహర్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ – గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 23 వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశమును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, మండల పరిధిలోని సర్పంచులు, మండల సాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో అత్యవసరమైన విషయాలపై చర్చించబడునని తెలిపారు.

## అమర వీరుల ఆశయ సాధనకు అందరూ కృషి చేద్దాం : డీఎస్పీ శ్రీనివాసులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ – గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్): అమరవీరుల ఆశయ సాధనకు అందరూ కృషి చేద్దామని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపానికి డిఎస్పి శ్రీనివాసులతో పాటు వన్ టౌన్ సిఐ. నాగేంద్ర ప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, ట్రాఫిక్ ఎస్ఐ. వెంకటరాముడు, ఎస్సై గోపికృష్ణ తోపాటు, ఏఎస్ఐ కేతన్న, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి సెల్యూట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ, తమ విధి బాధ్యతను తెలిపారు. తదుపరి డిఎస్పి తో పాటు సిఐలు మాట్లాడుతూ పరిరక్షణ, తీవ్రవాదులు, ఉగ్రవాదులు ,మత చాందసవాదులు, అసాంఘిక శక్తుల నుంచి సామాన్య మానవులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నామని తెలిపారు. ప్రతి పోలీసు దేశానికి వెన్నెముక లాంటి వారిని తెలిపారు. ఈ అమరవీరుల వారోత్సవాలు ఏడు రోజులు పాటు జరుగుతాయని తెలిపారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో..వ్యక్తి మృతి

పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పాతలింగాయిపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం..గ్రామానికి చెందిన కమ్మరి లింగం చారీ (36) హైదరాబాదులో మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇటీవల దసరా పండుగ కోసం గ్రామానికి వచ్చి ఉన్నాడు.గత కొన్ని నెలలుగా పని సరిగా లేక ఆర్థిక ఇబ్బంది కలిగింది.దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి.దీంతో లింగం తరచూ అప్పులు తీర్చే విషయంలో బాధపడుతూ ఉండేవాడు.సోమవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కాసేపటికి స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి అన్న సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## చేనేత సమస్యలపై స్పందించిన.... జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ – గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణములో చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను చూసి జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ స్పందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేశవ నగర్ 8వ వార్డు వెళ్లి చేనేత కార్మికుల కుటుంబాలను వారు పరామర్శించి, వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఎనిమిదో వార్డ్ ఇంచార్జ్ ధనుంజయ కూడా వెళ్లడం జరిగింది. తదుపరి ఇటీవల కొన్ని రోజులుగా వస్తున్న వర్షానికి మగ్గములోకి నీరు చేరడం వల్ల, చేనేత కార్మికులు ఎంత నష్టపోయారో అనే విషయాన్ని గ్రహించి వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంకారపు జయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం నేతన్నలు పడుతున్న ఇబ్బందులు చెప్పలేని పరిస్థితిలో ఉండడం జరుగుతోందని తెలిపారు. మురికి కాలువల గుండా మురికి నీరు మగ్గం గుంతలోనికి చేరి మగ్గం తడవడంతో, డ్యామేజీ ఐ నేతన్నలు పెద్ద మొత్తంలో ఆదాయాన్ని నష్టపోతున్నారని, నష్టాన్ని కూడా చవిచూసి ఎలా బ్రతకాలో అని వారి ఆవేదన నన్ను కలిసి వేసిందని తెలిపారు. మగ్గం లోకి నీరు చేరడం గోడలు కూడా నాని కూలిపోవడానికి అవకాశం ఉందని, గోడలకు కూడా కరెంటు తగిలే అవకాశం ఉందని, దీంతో చేనేత కుటుంబ సభ్యులు కూడా ఈ విద్యుత్ శాఖకు గురి అయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ విషయాన్ని గతంలో మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితము లేదని వారు మండిపడ్డారు. ఇప్పటివరకు జరిగిన నష్టానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, చేనేతలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నేతన్నలు పెద్ద ఎత్తున తమ కష్టాలను నాతో చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇక్కడి విషయాన్ని ధర్మవరం ఎమ్మార్వో కు, కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుంది : డిఎస్పీ శ్రీనివాసులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్): రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవం ను పురస్కరించుకొని పట్టణంలో కళా జ్యోతి సర్కిల్ దగ్గర గవర్నమెంట్ హై స్కూల్ నందు పోలీసు అమరవీరులతో దినోత్సవ సందర్భంగా రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం పోలీస్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు అని తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, రూరల్ ఏఎస్ఐ, ఎన్ నాగరాజు, 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్ సమక్షంలో దాదాపు 74 మంది రక్త దానం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వన్ టౌన్ సిఐ పి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఘనంగా అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది అలాగే పట్టణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సమాజం కోసం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తాం ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోనూ రక్తదానం గొప్పది. ఈరోజు ఇంత కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుముఖ్య అతిథులు సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ టూ టౌన్ సిఐ రెడ్డప్ప రూరల్ ఏ ఎస్ ఐ నాగరాజు కేత లోకేష్. హెచ్డిఎఫ్ బ్యాంక్ సుబ్బరాయుడు సిబ్బంది రజిని ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ రక్త బంధం ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమార్ జయప్రకాష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కొరత తీర్చండి



పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లల చెరువు మండల జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉపాధ్యాయుల కొరత అధికముగా కనిపిస్తొ ఉంది ఉన్న ఉపాధ్యాయులు అదనపు



తరగతులు నిర్వహించిన విద్యార్థులు నిస్సాహ స్థితిలో ఉన్నారు. ఎంపిక చేసుకున్న సబ్జెక్టులో పట్టు సాధించలేక పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు పాఠ్య పుస్తకముల సిలబస్ పూర్తి కాదేమో అని అయోమయంగా ఉన్నారు ఉన్నతాధికారులు స్పందించాలి అని విద్యార్థులు తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ నెగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి
## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





ఎన్టీఆర్ & కృష్ణ బ్యూరో - మోహనరావు ( శుభోదయం న్యూస్) విజయవాడ: అధికారులందరూ సమన్వయంతో పనిచేసి డ్రోన్ షో లో విఎంసి ఏర్పాట్లలో లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం సాయంత్రం పున్నమిఘాట్ వద్ద బబూరి గ్రౌండ్స్ లో జరగబోవు డ్రోన్ షో ఏర్పాట్లను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, తాత్కాలిక మరుగుదొడ్లను నిన్నంత ప్రదేశాలలో పెట్టడమే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎటువంటి అంతరాయం లేకుండా డ్రోన్ షోను విజయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్ ) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండెంట్ ఇంజన్ యువర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఈఈ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యరహిత నగరానికి చర్యలు తీసుకోండి
## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ఎన్టీఆర్ & కృష్ణ బ్యూరో - మోహనరావు ( శుభోదయం న్యూస్) కాలుష్యం రహిత నగరానికి చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ రూమ్ లో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ వారు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనిన




తర్వాత అధికారులకు ఆదేశాలిచ్చారు. త్రాగునీటి సరఫరా, వాడుకనీటి శుద్ధత గురించి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ న్యూఢిల్లీ కన్సల్టెన్సీ వారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో భాగంగా నగరంలో వాడుక నీటి శుద్ధత, త్రాగునీటి సరఫరా అంశాలపై తీసుకోవాల్సిన చర్యలు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులు నీటి శుద్ధత కోసం తీసుకోవాల్సిన చర్యలోని తీసుకొని విజయవాడ నగరాన్ని కాలుష్యం రహిత నగరంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఊళ్ళపాలెం హత్య కేసులో నిందితుడు అరెస్ట్!



సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): ఊళ్ళపాలెం హత్య కేసులో నిందితుడు పుట్ట వెంకటరావును సింగరాయకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ చావ హాజరత్తయ్య, ఎస్ఐ మహేంద్ర చాకి చక్యంగా వ్యవహరించి ముద్దాయిని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. సోమవారం ముద్దాయిని కందుకూరు కోర్టుకి హాజరు పరిచారు. చెడు వ్యసనాలతో.. మద్యం మత్తులో భార్యను హతమార్చినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. నిందితుడు వెంకట్రావు పై మృతురాలి తల్లి ఆదేమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన
### సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక
### రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రహిమాన్, వ్యవసాయ ఏడి. కృష్ణయ్య



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలోని గొట్లూరు రైతు సేవా కేంద్రంలో ధర్మవరం మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి సమాచారం హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రెహ్మాన్ వ్యవసాయ శాఖ ఏడి కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యత, చట్టంలోని పలు అంశాలను సిబ్బందికి వివరించడం జరిగింది. సమాచారం ఇవ్వడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వివరించామని వారు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచారం భద్రపరచాలని తర్వాత వచ్చే వారికి అప్పగించారని వారు తెలపడం జరిగిందన్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం సమాచారం రిజిస్టర్లు నిర్వహించాల్సిందిగా తాము సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సభ్యులు ఆయాజ్ భాష, లింగమయ్య, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రభుత్వ భవనాన్ని స్వాధీన పరచాలి
### కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన
### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్ ) యూనియన్ సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ లో పనిచేస్తున్న పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ ను కేటాయించడం జరిగింది. అయితే ఇటీవల కొందరు ధర్మవరం ప్రెస్ క్లబ్ పేరుతో ప్రెస్ క్లబ్ భవనాన్ని స్వాధీన పరుచుకుని,తోటి పాత్రికేయులను అగౌరవపరుస్తున్న వైనం ధర్మవరం పట్టణంలో చోటు చేసుకుంటోంది ప్రెస్ క్లబ్ భవనం ప్రస్తుతం పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఉపయోగించుకునే విధంగా చూడాలని లేకపోతే ధర్మవరం మున్సిపాలిటీ అధికారులు భవనాన్ని స్వాధీనం పరుచుకొనే విదంగా చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ కు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) యూనియన్ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ భవనం అధికారులు స్వాధీన పరచుకునే విధంగా మున్సిపల్ అధికారులకు సూచనలు ఇస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) యూనియన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీవైష్ణవ శ్రీనివాసులు, మరియు యం దొడ్డప్ప , ఆర్ గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యం నరసింహులు, మధుసూదన్, సంజయ్ కుమార్, గణేష్, రామాంజి, రాజు,సిఎన్ మూర్తి, విజయ రంగ,అంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్‌పై 5 రోజుల బూట్‌క్యాంప్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఈ రోజు సిబిఐటి కళాశాలలో ఔరంగాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో కలిసి రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్‌పై 5 రోజుల బూట్‌క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఐఈఎల్ఐటి లో అదనపు డైరెక్టర్/సైంటిస్ట్ - ఈ గా పనిచేస్తున్న డా. లక్ష్మణ్ కొర్ర ప్రసంగిస్తూ రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ వివిధ పరిశ్రమలలో పునరావృతమయ్యే, నియమ-ఆధారిత పనులను క్రమబద్ధీకరించగల మరియు ఆటోమేట్ చేయగల సామర్థ్యం కారణంగా ప్రస్తుత యుగంలో గణనీయమైన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రస్తుత యుగంలో, వ్యాపారాలు సమర్థత, చురుకుదనం మరియు వ్యయ-సమర్థతపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. పునరావృతమయ్యే పనులను స్వయంచాలకంగా చేయడం, ఖచ్చితత్వాన్ని పెంచడం మరియు డిజిటల్ పరివర్తన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం వంటి వాటి సామర్థ్యం ఆధునిక వ్యాపారాలకు పోటీగా ఉండాలనే లక్ష్యంతో ఈ టెక్నాలజీ యొక్క ఆవసఖ్యత పెరుగుతుంది అని తెలిపారు. ప్రిన్సిపాల్, సీబీఐటీ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు ప్రసంగిస్తూ విద్యార్థులు నూతన సాంకేతికతలను నేర్చుకునేలా తెలివిగా మెలగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ బాబు ప్రసంగిస్తూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వారం రోజులపాటు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించోకోవాలని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధినేత ప్రొఫెసర్ ప్రొ. ఎం. వేణు గోపాలాచారి, ప్రొ. సురేష్ పబ్బోజు, శ్రీ కె గంగాధర్ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రతుకు భారంగా భద్రతకు దూరంగా ఉన్న హమాలీలు
## సమస్యలు పరిష్కరించాలి సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): బ్రతుకు భారంగా భద్రత దూరంగా ఉన్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల కేంద్రంలోని సరస్వతి విద్యా మందిర%శీ% లో జనరల్ హమాలి ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నాగార్జున అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియుజిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెదబల్లి బాబా, సిఐటియు మండల కన్వీనర్ కమల్ భాష ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నిత్యవసర సరుకులు హమాలీలు ప్రజలకు చేరువేస్తున్నారు అదేవిధంగా భద్రతకు దూరంగా బ్రతుకు భారంగా ఉన్న పరిస్థితి కేరళ తరహాలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి కుల్లాయప్ప, కోశాధికారి నాగార్జున, ఉపాధ్యక్షులు బి గంగాధర్, శీన, సహాయ కార్యదర్శులు వీ ,సీనప్ప బీ, సీన 20మంది కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఉంటుందిఅని తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు అజరామరం
## విరామము అనే మాట లేని డిపార్ట్మెంట్ పోలీస్ : సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): రాత్రి పగలు అనే తేడా లేకుండా తమ కుటుంబాల కన్నా నిత్యం ప్రజల మానప్రాణాల కోసం ఎనలేని కృషి చేస్తున్న వ్యవస్థ పోలీస్ వ్యవస్థని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రఘునాథ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను పట్టణ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భోజనం తింటున్న సమయంలోనైనా ఒక ఫోన్ కాల్ వస్తే అలాగే లేచి వెళ్లే పరిస్థితి పోలీసులకు ఉందని, వారి కుటుంబాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న పోలీసుల పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ఉండాలని, వారితో సోదర భావంతో మెలగాలని వారన్నారు. పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన వారిలో స్థానిక పోలీసులు వరికుంటపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గౌరమ్మ పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం: (శుభోదయం న్యూస్):బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళలు పున్నమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గౌరమ్మ పూజలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచార సంప్రదాయాలను పాటించడం గొప్ప విషయం అన్నారు.



అనంతరం కాలనీ మహిళలు కౌన్సిలర్ చంద్రారెడ్డిని, స్థానిక నాయకులు పి.కరుణాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శేఖర్, రవితేజ, ముత్యాలు, విజయ,రాజేశ్వరి, తేజమ్మ,ఇందిర,అమ్ములు,తులసమ్మ, పద్మ,శ్రీలత, కవిత,ఇందుకుమారి, వజ్రం,జ్యోతి, అనురాధ, నాగలక్ష్మి,వాసు,జైరాం,సాయి, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి
## ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్



కామరెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి



ఎల్లారెడ్డి పట్టణంలో పోలీసు పట్టణ ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత చెడు వ్యాసనా లకు బానిసలు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన ఎందరో పోలీసుల సేవలు మరువలేమని కొనియాడారు. అమరవీరులను స్మరించుకుంటూ వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ శాంతి ర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతుల సమస్యలు పరిష్కరించండి
## అమ రాపురం తాసిల్దార్ తో బహుజన చైతన్య వేదిక



శ్రీ సత్య సాయి జిల్లా, (శుభోదయం న్యూస్): పెనుగొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ నందు ఇచ్చిన అమరాపురం రైతుల వినితుల విషయంలో ఏలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అనే విషయాల గురించి శనివారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. అమ రాపురం మండలం తహసిల్దార్ ని కలిసి రైతులకు సంబంధించిన సమస్యల గురించి వాటిని ఎప్పటి వరకు పరిష్కరిస్తారనే విషయాలు చర్చించడం జరిగినది. సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత తొందరలో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం నందు సీనియర్ అమరాపురం దళిత నాయకుడు నారాయణప్ప , అమలాపురం జడ్పిటిసి ఉత్తో మూర్తి, అమరాపురం ఎక్స్ సర్పంచ్ ప్రసాద్ , కెంకీర గ్రామ రైతులు, వలస గ్రామానికి చెందిన గొల్ల కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## మోడీ డిగ్రీ సర్టిఫికెట్ల కేసులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు



**న్యూఢిల్లీ,:** ప్రధాని మోడీ డిగ్రీ సర్టిఫికెట్ల కేసులో మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మోడీ డిగ్రీపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి గుజరాత్ యూనివర్సిటీ పరువు నష్టం దావా వేసింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం విచారించిన న్యాయస్థానం పిటిషన్ కొట్టేసింది. దీంతో ఆయనపై పరువు నష్టం కేసు విచారణ కొనసాగనుంది. గుజరాత్ యూనివర్సిటీ వేసిన పరువు నష్టం కేసులో భాగంగా గుజరాత్ పోలీసులు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేశారు. దీనిపై కేజ్రీవాల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా.. ఆయన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాజాగా ఇక్కడ కూడా కేజ్రీవాల్‌కు భంగపాటు ఎదురైంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం సోమవారం కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ జరిపింది. వాదోపవాదాల అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. గతంలో ఇలాగే ఆప్ నేత సంజయ్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 2024లో కొట్టివేసినట్లు ధర్మాసనం గుర్తుచేసింది. ఇదిలా ఉంటే సుప్రీం కోర్టులో కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. మోడీ డిగ్రీని యూనివర్సిటీ ఎందుకు బయటపెట్టడం లేదు? ఆ డిగ్రీ నకిలీదా? అని ఆయన ప్రశ్నించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అవమానకరంగా ఉంటే గుజరాత్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కాదు నరేంద్ర మోడీయే పరువు నష్టం దావా వేయాల్సిందని సింఘ్వీ వాదించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలను యూనివర్సిటీకి అవమానకరంగా పరిగణించలేమన్నారు. యూనివర్సిటీ తరఫున భారత సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. సంజయ్ సింగ్ కేసులో ఇచ్చిన తీర్పును ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. యూనివర్సిటీ లాయర్ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం పరువు నష్టం విచారణను కొనసాగించాలని నిర్ణయించింది.

## విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనల్ని ప్రభుత్వం విరమించుకోవాలి



**హైదరాబాద్, :** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల ద్వారా 18,500 కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇవాళ ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. వివిధ మార్గాల్లో ప్రజలపై విద్యుత్ భారం మోపాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. గృహ అవసరాలకు నెలకు 300 యూనిట్లు దాటితే ఫిక్స్డ్ ఛార్జ్ ఐదు రెట్లు పెంచాలని భావిస్తోందని, పది రూపాయలు ఉన్న ఛార్జీని 50 రూపాయలు చేయాలని భావిస్తోందన్నారు. ఇళ్ళల్లో 300 యూనిట్లు దాటడం కామన్ గా మారిందని, విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని మేము ఈఆర్సి చైర్మన్ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. పరిశ్రమలన్నింటిని ఒకే కేటగిరి కిందకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం విధానాలతో రాష్ట్రంలో పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని, ఫాక్స్ కాన్ సంస్థ ఇప్పటికే చెన్నైకి వెళ్ళిందని, రైతులు పూర్తిగా నైరాశ్యంలో ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలనే ఆలోచనపై ఇప్పటి వరకు ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదని, ట్రూ అప్ చార్జీల పేరుతో 12,500 కోట్లు విద్యుత్ సంస్థలు పెంచాలని చూస్తే కేసీఆర్ తిరస్కరించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపిందని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. విద్యుత్ చార్జీలు పెంచితే రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, ప్రజలను అప్రమత్తం చేసేందుకు మేము ఈఆర్సీకి వినతిపత్రం ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. అంతేకాకుండా..'గ్రూప్ 1 పై మా పార్టీ తరపున సుప్రీంకోర్టులో పిటీషన్ వేశాము.. సుప్రీంకోర్టు మా పిటిషన్ ను తిరస్కరించలేదు.. జీవో 29 ద్వారా నష్టం జరుగుతుందని మేము ముందే చెప్పాము.. ప్రశాంతంగా జరగాల్సిన గ్రూప్ 1 పరీక్షలు గందరగోళంలో జరుగుతున్నాయి.. 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేసీఆర్ జీఓ తీసుకువచ్చారు.. మేము తెచ్చిన జీవో 55 బలహీన వర్గాలకు అనుకూలంగా ఉంది.. జీవో 29పై హైకోర్టులో ఇంప్లీడ్ అవుతాము.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చింది నిరుద్యోగులు.. నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వెళ్లి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.. నేను జర్నలిస్టులను అవమానించలేదు.. మూసీని పురిటిలోనే దామగుండంలో చంపే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారు.. బండి సంజయ్ కి రేవంత్ రెడ్డి రహస్య మిత్రుడు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై రైడ్ జరిగితే ఇప్పటి వరకు ఈడీ నోట్ ఇవ్వలేదు.. బీఆర్ఎస్ వున్నప్పుడు రాష్ట్రంలో ఒక్క సంఘటన జరగలేదు.. కాంగ్రెస్ వచ్చాక ఘటనలు జరుగుతున్నాయి.. ముత్యాలమ్మ గుడిపై దాడి జరిగితే నేను ట్వీట్ చేస్తే.. ప్రభుత్వం నాకు శాంతి భద్రతల కిందకు వస్తుందని నోటీసు పంపింది రేవంత్ రెడ్డికి సిగ్గుంటే నువ్వు రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు రావాలి' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## మెగా ఉచిత వైద్య,గుండె శిబిరం ఏర్పాటు చేసిన... ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ నిడిమామిడి విష్ణు నారాయణ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ – గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ యువ నాయకుడు నిడిమామిడి విష్ణు నారాయణ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మల్లేపల్లి గ్రామంలో ప్రస్తుత పరిస్తులలో వైద్య సదుపాయాలు సరిగా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల పల్లె గ్రామాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తన వంతు సాయంగా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం, మల్లేపల్లి గ్రామ పంచాయతీ లో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు ముక్యంగా ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా ముదిగుబ్బ మండలం, మల్లేపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొని తమ ఆరోగ్యం పరిస్థితుల రీత్యా పరీక్షలు చేసించుకొని తగిన జాగ్రత్తలు తీసుకొనే విదంగా ఉచిత వైద్య సదుపాయాలను వినయోగించుకున్నారు. అంతే కాక గుండె సమస్యలతో బాధ పడుతున్న కొంత మంది గ్రామస్తులని గుర్తించి వారికీ ఉచితంగా ఆపరేషన్ చేసే విదంగా ఏర్పాటు చేసాం అని కిమ్స్ సవీర డాక్టర్స్ పల్లె పల్లె గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. అనంతరం విష్ణు నారాయణ మాట్లాడుతూ మారుమూల పల్లె గ్రామల ప్రజలు వైద్య సదుపాయాలు అనుకూలంగా లేక ఇబ్బందులు ఎదురుకొంటున్న సమయం లో వారికీ తన పుట్టినరోజు రోజు సందర్బంగా తన వంతు చేతనైనంతలో వైద్య సదుపాయాలు అందించే ఆలోచనలో మారు మూల ప్రాంతం ఐనా మల్లేపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేసారు. అంతే కాకుండా ముమ్మందుకు రాబోయే రోజుల్లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే విదంగా కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ నిడిమామిడి విష్ణు నారాయణ, ముదిగుబ్బ మండల దళిత నాయకుడు మల్లేపల్లి పవన్ కుమార్ మరియు అతని మిత్రులు ధర్మవరం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు పోతులయ్య, సాకే గుణశేఖర్, సర్ఫుద్దీన్, సర్వలింగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. సవేరా హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర తివాచీ..!




రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పెట్టుబడిదారులను రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నామని సి.ఎం చంద్రబాబు నాయుడు పిలుపునిస్తూ రాష్ట్రంలో వ్యాపార అనుకూల ప్రభుత్వం ఉందని చెప్పడం ద్వారా కార్మిక, ఉద్యోగుల పట్ల సర్కారు ఎటువంటి వైఖరి తీసుకుంటుందో చెప్పకనే చెప్పినట్టయింది. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో సమగ్ర సంప్రదింపుల ఆధారంగా రూపొందిచామని, దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను తాము నిర్మించబోతున్నట్లు గొప్పగా చెప్పారు. వ్యక్తిగతంగా తాను పెట్టుబడులు పెట్టేవారికి హామీ ఇవ్వాలనుకుంటున్నానని, దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముఖ్యంగా మన రాష్ట్రంలో ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదంటూనే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చేవారి కోసం ఎదురు చూస్తున్నట్లు సిఎం చెప్పడం ఈ ప్రభుత్వ ప్రాధాన్యతను విడమర్చింది. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండేదనీ తమ ప్రభుత్వం ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదాన్ని ఎత్తుకుందని ఇంతకు ముందే ఆయన ప్రకటించడం పెట్టుబడిదార్లకు భరోసా కల్పించడానికే! ముఖ్యమంత్రి ప్రకటనకు వేగంగా స్పందించిన ఎ.పి ఛాంబర్స్ స్తోత్ర పాఠాలు పాడడం ఆశ్చర్యకరం కాదు. ప్రభుత్వం ఆమోదించిన ఆరు కొత్త పాలసీలతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, ఇప్పటి వరకూ వచ్చిన పాలసీలకంటే అత్యంత మెరుగైనవని పేర్కొన్నారు. ముఖ్యంగా పీపుల్ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పిపిపిపి) పద్ధతిలో తీసుకువస్తున్న ప్రైవేటు పారిశ్రామిక పార్కులు రాష్ట్రంలో తిరుగులేని అధ్యాయాన్ని సృష్టిస్తాయని ఆనందం వ్యక్తం చేయడం ప్రజల సంపద పెట్టుబడిదార్ల పరం అవుతుందనే! పార్కుల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, ఇది పారిశ్రామిక వేత్తలకు కొత్త ఉత్సాహాన్ని నింపుతుందనడంలో సందేహం లేదని వివరించారు. ప్రసుత్తం ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పెరుగుతోందని, దీని ప్రభావం ఎ.పి లోనూ ఉందన్న నగ సత్యాన్ని వారు చెప్పక తప్పలేదు. అయితే నూతన పాలసీల వల్ల ఉపాధి పెరుగుతుందని చెప్పడం డొల్లతనమే. ప్రస్తుత ఎనర్జీ పాలసీలో పెట్టుబడిదారులకు అనేక సానుకూల అంశాలు ఉన్నాయని, సోలార్ ఎనర్జీకి 25 శాతం, గ్రీన్ హైడ్రోజన్‌కు 30 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించడంపట్ల వారు ఉబ్బి తబ్బిబ్బయారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని, ఆ తర్వాతే తుది రూపం ఇవ్వాలన్న డిమాండ్లు న్యాయసమ్మతమైనవి. 20 లక్షల ఉద్యోగాలతో పాటు రూ.30 లక్షల కోట్లు పెట్టుబడులు రాబోయే ఐదేళ్లలో వస్తాయని చెప్పారు కానీ గతంలో విశాఖలో జగన్ మోహన్ రెడ్డి సమావేశం పెట్టి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రకటించినా వాస్తవంగా వచ్చిన పెట్టుబడులెన్నో, ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందీ ఎవరూ చెప్పలేదు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినా డిఎస్‌సి ఊసే లేదు. రాష్ట్రంలో 2.50 లక్షల ఎకరాలను సెజ్ పేర సేకరించారని, నేటికీ ఇవన్నీ ఖాళీగానే ఉన్నాయి. వాటిలో పరిశ్రమలనైనా నెలకొల్పాలి లేదా తిరిగి రైతులకు ఇచ్చేయాలి. 2008లో ఏర్పడిన కాకినాడ సెజ్‌లో నేటికీ ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదు. ప్రకృతి వనరులను కార్పొరేట్ల పరం చేసేందుకే కేంద్రంలోని మోడీ పనిచేస్తుండగా ఇక్కడి కూటమి సర్కారు కూడా ఆ బాటనే సాగడం దారుణం. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోవున్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజల ఆమోదం లేకుండానే వందల ఎకరాలను ఆదానీకి కట్టబెట్టాలని చూస్తున్నారు. విశాఖ సెజ్‌లో రాత్రికి రాత్రి లాకౌట్ ప్రకటించడంతో 1000 మంది కార్మికులు వీధిన పడ్డారు. హిందూపురం, కాకినాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో వేలాది మంది మహిళలు 14 గంటల పాటు పని చేస్తున్నా కనీస వేతనాలు ఇవ్వడం లేదు. ఇలా చెబుతూ పోతే కార్మికుల కష్టాలెన్నో! ఉన్న పరిశ్రమలు మూత పడుతుంటే కొత్త పరిశ్రమలు ఎక్కడి నుంచి వస్తాయన్నది మరో ప్రశ్న. ఏది ఏమైనా ప్రభుత్వం కష్ట జీవులకు రక్షణ కల్పించే విధానాలు చేపట్టాలే తప్ప శతకోటీశ్వరులకు సేవ చెయ్యడం తగదు.

# నిరాశ వద్దు - నైపుణ్యమే హద్దు



దేశంలో యువకుల్లో 25% మంది చదువు, శిక్షణ, కొలువులు లేకుండా కొట్టుమిట్టాడుతున్నట్టు ఇటీవల నిర్వహించిన అధ్యయనాల ద్వారా వెల్లడైంది. వీరిలో అమ్మాయిలైతే 38.1% వరకు ఉన్నట్టు తేలింది. ఏం చేయకుండా వీరంతా ఎలా గడుపుతున్నారు? అని పరిశీలిస్తే ఇంటిపనుల్లో తలమునకలై ఉండడమో, లేక నిరాశా నిస్పృహల్లో కుంగిపోతుండడమో కనిపిస్తోంది. ఇటువంటి వారికి సాంకేతిక నైపుణ్యం అందించే అవకాశాలు ఇప్పుడు ఎన్నో ఉంటున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకుంటే ఉపాధికి లోటు ఉండదు. అవసరాలకు తగినట్టు సాంకేతిక నైపుణ్యం లభిస్తుంది. ఈ ఆధునిక సాంకేతిక యుగంలో డ్రోన్ల వినియోగం గురించి తెలియని వారుండరు. రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌గాజా హమాస్ యుద్ధాలలో డ్రోన్లతో దాడులు విపరీతంగా సాగుతుండడం ప్రత్యక్షంగా చూస్తున్నాం. రణ రంగానికే కాదు, సరిహద్దుల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్ల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. సినిమాటోగ్రఫీ, పైప్‌లైన్లు, ఆనకట్టల తనిఖీలు, ఇతర సర్వేలన్స్‌లకు డ్రోన్లు వినియోగమవుతున్నాయి. ఈ డ్రోన్లు ఆన్‌బోర్డ్ కెమెరాలతో అమర్చి వినియోగిస్తే లైవ్‌ను నేరుగా ఆపరేటర్ డివైస్‌కు అంటే గాగుల్స్‌కు లేదా స్మార్ట్ ఫోన్లకు పంపిస్తాయి. సకాలంలో కచ్చితంగా లక్షాలను గుర్తిస్తాయి. హైదరాబాద్, బెంగళూరుకు చెందిన కొన్ని స్టార్టప్‌లు ఇప్పుడు డ్రోన్ల తయారీయే కాకుండా, యువతకు డ్రోన్లు నడపడంలో పైలట్లుగా శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకం విరివిగా సాగుతున్నందున డ్రోన్ పైలట్లుగా యువతకు ఉపాధి మార్గాలు పుష్కలంగా ఉంటున్నాయి. విత్తనాలు జల్లడం నుంచి రసాయనాలను పిచికారీ చేయడం వరకు అన్ని పనులను డ్రోన్లచే చేయిస్తున్నారు. అయితే డ్రోన్లను నడిపే పైలట్లుగా శిక్షణ పొందడం తప్పనిసరి. డ్రోన్ల పైలట్లుగా శిక్షణ ఇచ్చే సంస్థలు హైదరాబాద్, బెంగళూరులో ఉన్నాయి. పొలాల్లో రసాయన మందులు జల్లడానికి డ్రోన్లను నడిపై పైలట్లకు నెలకు రూ. 60 వేలు వరకు ఆదాయం లభిస్తుంది. అయితే డ్రోన్ పైలట్లకు డిమాండ్ బాగా ఉన్నప్పటికీ వీరి సంఖ్య చాలా తక్కువగాఉంటోంది. ప్రస్తుతం దేశం మొత్తం మీద 24000 మంది మాత్రమే రిజిస్టర్డ్ పైలట్లు ఉన్నారు. కానీ వీరి అవసరం లక్షల్లో ఉంది. సప్లయి, డిమాండ్ల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటోందని హైదరాబాద్‌కు చెందిన డ్రోన్ల పైలట్ శిక్షణ సంస్థ మారట్ డ్రోన్స్ కో ఫౌండర్, సిఇఒ వి ప్రేమ్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో లక్ష డ్రోన్లు ఆపరేషన్‌లో ఉన్నాయి. కానీ 2027 నాటికి వివిధ రంగాలకు ఈ డిమాండ్ సంఖ్య మిలియన్‌కు చేరుకుంటుంది. ఈ విధమైన అభివృద్ధి కనిపిస్తున్నా నైపుణ్యం కలిగిన డ్రోన్ పైలట్ల కొరత తీవ్రంగానే ఉంటోందని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డ్రోన్ నిబంధనలు 2021 ప్రకారం ఎవరైనా సరే చిన్నపాటి నుంచి మధ్యతరహా వాణిజ్యపరమైన డ్రోన్‌పై విహరించాలంటే రిమోట్ పైలట్ సర్టిఫికేషన్, లైసెన్సు కలిగి ఉండాలి. ప్రతి డ్రోన్‌కు ఏకైక సీరియల్ నంబర్ ఉంటుంది. కానీ ఆపరేషన్‌లో ఉంటున్న చాలా డ్రోన్‌లకు ఈ నంబర్లు ఉండడం లేదు. రిజిస్టర్ అయిన డ్రోన్లు కన్నా రిజిస్టర్ కాని డ్రోన్ల సంఖ్యే ఐదు నుంచి పదింతలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ డిమాండ్‌ను నెరవేర్చడం కోసం మారట్ డ్రోన్లు, ఇతర కంపెనీల డ్రోన్లు సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి పనిచేయడం ప్రారంభించాయి. ముఖ్యంగా వ్యవసాయంలో రోజూ వివిధ పనులకు లక్షల డ్రోన్లు అవసరమవుతున్నాయి. హైదరాబాద్ డ్రోన్ శిక్షణ సంస్థలు అనేకం పుట్టుకొస్తున్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చరల్ యూనివర్శిటీతో మారట్ డ్రోన్ అకాడమీ భాగస్వామ్యం చెంది డ్రోన్ ట్రయినింగ్ అకాడమీని నడుపుతోంది. ఇది కాక, తెలంగాణ అకాడమీ, ఇండియా డ్రోన్ అకాడమీ, ద్రోణాచార్య వంటి సంస్థలు కూడా ఉంటున్నాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు రైతులను, వుమెన్ సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులను, యువ రైతులను, వ్యవసాయ పట్టభద్రులను సాధికారత చేయడంపై దృష్టి పెట్టాయి. వ్యవసాయానికి సంబంధించి డ్రోన్ టెక్నాలజీలో మంచి సామర్థం పెంపొందించడమే ఈ శిక్షణ లక్షం. ఇంతవరకు 700 డ్రోన్ పైలట్లు తమ శిక్షణ పూర్తి చేసుకున్నారని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. డ్రోన్ ఏవియేషన్, పేలోడ్ వంటి అడ్వాన్స్‌డ్ ఆపరేషన్స్, స్ప్రేయింగ్ సిస్టమ్స్ తదితర అంశాల్లో శిక్షణ సమగ్రంగా ఇస్తారు. అగ్రికల్చర్ నుంచి మైనింగ్, కన్‌స్ట్రక్షన్ రంగాల వరకు గ్రాడ్యుయేట్లకు ఇందులో నెలకు రూ. 60 వేలు నుంచి రూ. 70 వేలు వరకు ఆదాయం లభిస్తుంది. శిక్షణ పొందిన పైలట్లు డ్రోన్ల కోసం రూ. 6 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. రైతులు వీటిని ట్రాక్టర్ల మాదిరి బాడుగకు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. రసాయన మందులు చల్లడానికి సాధారణంగా తీసుకున్న సమయం కూడా డ్రోన్ల వినియోగం వల్ల చాలా తగ్గుతుంది. అదీకాక రైతులకు రసాయనాల ప్రభావం నుంచి ఆరోగ్యానికి ముప్పు తప్పుతుంది.

# ఉన్నత అవకాశాలకే విదేశీవలస



మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ (తిరువనంతపురం) సర్వే ప్రకారం 2023లో కేరళ నుంచి విదేశాలకు ఉన్నత చదువులకోసం 2.5 లక్షల మంది విద్యార్థులు వలస వెళ్లారు. దేశం మొత్తం మీద విదేశాలకు వెళ్లిన మొత్తం విద్యార్థుల సంఖ్యలో కేరళ విద్యార్థుల సంఖ్యే 20% వరకు ఉంటోందని తేలింది. కేరళ నుంచి ఇంత భారీ ఎత్తున విద్యార్థులు వలస వెళ్లడానికి దారి తీసే పరిస్థితులు ఏమిటి? ఈ విధమైన పరిస్థితి కేరళ రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక అంశాలపై విపరీత ప్రభావం చూపిస్తుంది. ఏ దేశంలో ఉపాధికి, ఉద్యోగాలకు అవకాశాలు పుష్కలంగా ఉంటాయో, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కడ ప్రోత్సాహకర వాతావరణం ఉంటుందో అక్కడకు ప్రజలు వలస వెళ్లడం సహజం. అలాగే విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు భారీ ఎత్తున అవకాశాలు ఉంటున్నందున విద్యార్థుల వలస విశేష సంఖ్యలో కొనసాగుతోంది. కేరళలో విద్యావంతులు ఎక్కువే. నిరుద్యోగమూ ఎక్కువే. ఉద్యోగాలను ఆశిస్తూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీల్లో 2023లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి సంఖ్య 29 లక్షలు దాటింది. వీరిలో ఎస్ఎస్ఎల్‌సి లేదా అంతకన్నా ఎక్కువ చదువుకున్న వారి సంఖ్య 23 లక్షల వరకు ఉంది. సాంకేతికంగా అర్హత కలిగిన వారు 3.5 లక్షలకు పైబడి ఉన్నారు. దీనికి తోడు యూనివర్శిటీల చదువులు పూర్తి చేసుకుని ఏటా లేబర్ మార్కెట్‌లోకి చేరుతున్న వారి సంఖ్య మరో లక్ష వరకు ఉంటోంది. మరోవైపు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న వారి సంఖ్య 20 లక్షలు దాటింది. అలాంటి గెస్ట్ వర్కర్లు ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉంటారు. కానీ నిరుద్యోగులైన విద్యావంతులు మాత్రం ఏపని అయినా చేయడానికి సిద్ధంగా ఉండరు. వీరు తమ సామాజిక హెూదాకు తగ్గట్టు ఎక్కువ వేతనం అందించే సుస్థిరమైన ఉద్యోగాలను ఆకాంక్షిస్తుంటారు. అయితే అలాంటి ఉద్యోగాలు చాలా తక్కువగా ఉండటంతో నిరుద్యోగులు అలాగే ఉండిపోతున్నారు. మొత్తం మీద వలస విద్యార్థులు ముఖ్యంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లడానికి ముందు వరుసలో ఉండడం పరిపాటి. ఈ దేశాల్లో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీగా లభించే అవకాశాలు పుష్కలంగా ఉండడమే ఈ ఆకర్షణకు కారణం. కేరళలో ఇచ్చే వేతనం కన్నా అనేక రెట్లు వేతనం విదేశాల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు అమెరికాలో పనిచేసే ఒక నర్సు నెలకు రూ. 4,00,000 వరకు సంపాదిస్తోంది. దీనికి తోడు విలాసవంతమైన నివాసం, కార్లు, అత్యంత ఆధునికమైన పరికరాల వినియోగం కేరళలో ఉండే తమ తల్లిదండ్రులకు అందేలా చేస్తోంది. విదేశాల్లో ఈ విధంగా సంపాదించే వేతనాల్లో కనీసం పదోవంతైనా కేరళలోని నర్సుకు దక్కడం లేదు. కలలోనైనా అలాంటి విలాస జీవనం ఊహించే అవకాశం కలగదు. నర్సులే కాదు, దాదాపు అన్ని కేటగిరీలకు చెందిన వర్కర్లు కేరళలో తమ వేతనాలతో అలాంటి విలాసవంత జీవితాన్ని కలగనడానికైనా అవకాశమే ఉండదు. వలస వెళ్లిన వారి కుటుంబాలు కేరళలో అత్యంత విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. ఈ కుటుంబాల యువకులు, కుర్రాళ్లు సాధారణంగా తమకు తాము విలాసవంతమైన జీవితాన్నే కోరుకుంటారు. అలాంటి బంగారు స్వప్నాలు వారిని విదేశాలకు వెళ్లి చదువుకోడానికి, అక్కడే ఉద్యోగాలు చేయడానికి దోహదం చేస్తున్నాయి. అయితే చాలా మందికి విదేశాలకు వలస వెళ్లడం పూలబాట కాకపోవచ్చు. అమెరికా ఇటీవల తీసుకున్న నిర్ణయం భారతీయ కుటుంబాలకు చెందిన వేలాదిమంది పిల్లల భవిష్యత్తు త్రిశంకు స్వర్గంగా ఉంటోంది. చిన్నవయసులో తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వచ్చినవారు అక్కడే పెరిగి, చదువులు పూర్తి చేసుకుని తమకు 21 ఏళ్లు రాగానే అమెరికా ప్రభుత్వం వారిని స్వదేశానికి దయచేయండి అని చెప్పడం వివాదాస్పదంగా తయారైంది. ఇక తెలుగు రాష్ట్రాల విద్యార్థుల పరిస్థితిని పరిశీలిస్తే అమెరికాలో భారతీయ విద్యార్థుల్లో 12.5 శాతం మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన తెలుగువారే ఉన్నారు. అందువల్ల ఎవరైనా తెలుగు రాష్ట్రాల నుంచి కొత్తగా అమెరికాకు వస్తే తమ చుట్టూ తెలుగువారే ఎక్కువగా కనిపిస్తుండటంతో వారు విదేశాల్లో ఉన్నామన్న భావన కన్నా స్వంత రాష్ట్రాల్లోనే ఉన్నామన్న అనుభూతి కలుగుతోంది. అమెరికాలో తెలుగు మాట్లాడే జనాభా 2016లో 3,20,000 నుండి 2024 నాటికి 1.23 మిలియన్‌కు పెరిగింది. అమెరికా సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా కాలిఫోర్నియాలో అత్యధికంగా తెలుగు మాట్లాడే జనాభా దాదాపు 2,00,000 వరకు ఉంది. ఇప్పుడు అమెరికాలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో 11 వ స్థానంలో తెలుగు ఉంది.